ప్రజాశక్తి

ఆదివారం 7 మే 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

టెన్త్‌లో దిగజారిన స్థానం

- ఉమ్మడి కృష్ణాలో 73.87 శాతం మంది ఉత్తీర్ణత
- పెరిగిన ఉత్తీర్ణతా శాతం
- కృష్ణాకు 11వ స్థానం, ఎన్‌టిఆర్‌కు 14వ స్థానం
- బాలికలదే హవా

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ అర్బన్, కలెక్టరేట్ (కృష్ణా) : పదో తరగతి ఫలితాల్లో ఉమ్మడి కష్ణాజిల్లాలో 73.87 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో బాలికలు తమ హవా చాటుకున్నారు. జిల్లాల పునర్విభజన అనంతరం తొలిసారిగా కొత్త జిల్లాల ప్రకారం ఫలితాలను అధికారులు ప్రకటించారు. ఈసారి రాష్ట్రంలో కష్ణాజిల్లా 11వ, ఎన్టీఆర్ జిల్లా 14 వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సకల సౌకర్యాలకు, విద్యా ప్రమాణాలకు కేంద్రమైన ఉమ్మడి కష్ణాజిల్లాలో పదో తరగతి ఫలితాల్లో వెనకబడటం విద్యాశాఖ అధికారులను కలవరానికి గురిచేసింది. 2015-16 విద్యా సంవత్సరం నుంచి 2018-19 వరకు తొమ్మిదో స్థానం పదిలంగా ఉంటే, కరోనా అనంతరం జరిగిన 2021-22 విద్యా సంవత్సరం పరీక్షల్లో పదో స్థానం లభించింది. ఈఏడాది కష్ణాజిల్లా 11వ, ఎన్టీఆర్ జిల్లా 14 స్థానానికి దిగజారటం చర్చనీయాంశంగా మారింది. నిజానికి ఇతర జిల్లాల కంటే ఇక్కడే ఉత్తీర్ణత శాతం అధికంగా నమోదు కావాలి. కానీ మారుమూల జిల్లాలతో పోలిస్తే వెనుకబడటం ఆందోళన కలిగిస్తోంది.

ఉమ్మడి కష్ణాజిల్లాలో కరోనాకు ముందు పదో ఉత్తీర్ణత 90 శాతానికిపైగా ఉండేది. అయితే గతేడాది ఉమ్మడిజిల్లా 10వ స్థానం సాధించగా, ఈఏడాది రాష్ట్రంలో 11, 14 స్థానాలకు వెళ్లడం గమనార్హం. అయితే గత ఏడాది ఉమ్మడి కష్ణాజిల్లాలో 65.21 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది 73.87 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఉత్తీర్ణత శాతం పెరగడం కొంత ఊరటనిస్తోంది.విజయవాడ శ్రీచైతన్య విద్యార్థి పి.తేజస్వంత్ 596 మార్కులు, ఎల్‌విఎన్ శరణ్య 595 మార్కులు, కానారు నారాయణ విద్యార్థి ఎం.హంసిని 595 మార్కులు సాధించి ఎన్‌టిఆర్ జిల్లాలో మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అలాగే కృష్ణాజిల్లా అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎ.ప్రేమ్ సాయి 592 మార్కులు సాధించి చరిత్ర సృష్టించాడు.

కృష్ణాజిల్లాలో

కృష్ణాజిల్లాలో బాలికలు 78.5 శాతం ఉత్తీర్ణత సాధించి తమ హవా చాటుకున్నారు. బాలురు 71.18 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లావ్యాప్తంగా 19,670 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 14,688 మంది ఉత్తీర్ణులయ్యారు. 10,280 మంది బాలురు పరీక్షకు హాజరుకాగా, 7,317 మంది బాలురు ఉత్తీర్ణత పొందారు. 9,390 మంది బాలికలు పరీక్షకు (మిగతా 6లో)

ఉమ్మడి జిల్లాలో ఉత్తీర్ణతా శాతం ఇలా

సంవత్సరం	హాజరైనవారు	ఉత్తీర్ణులు	శాతం	స్థానం
2014-15	55,494	50,349	90.73	10
2015-16	56,356	52,471	93.11	09
2016-17	56,002	52,089	93.01	09
2017-18	55,128	52,838	95.85	09
2018-19	55,397	52,052	93.96	09
2021-22	54,666	35,647	65.21	10
2022-23	46,806	34,516	73.87	కృష్ణా 11, ఎన్టీఆర్ 14

(కరోనా నేపథ్యంలో 2019-20, 2020-21లో పరీక్ష రాసిన విద్యార్థులంతా ఉత్తీర్ణులైనట్లు ప్రభుత్వం ప్రకటించింది.)

తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

తమ పిల్లలు సరైన మార్కులు తెచ్చుకోలేదనో, ఉత్తీర్ణులు కాలేదనో ఏదో నేరానికి పాల్పడినట్లు వారిని దూషించడం, వారిని వెలివేసినట్లు చూడడం చేస్తే ఆ పిల్లలు ఏనిర్ణయమైనా తీసుకుని తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చే ప్రమాదం ఉందని మానసిక వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఫలితాలెలా ఉన్నా తమ బిడ్డలను ఆదరించాలని, ముఖ్యంగా ఫలితాలు వెలువడిన వారం రోజులపాటు వారి ప్రవర్తన పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఆందోళనకు గురైనట్లు ఉన్నా, ఏదో కోల్పోయిన ఫీలింగ్ ఉన్నా వారికి ధైర్యం చెప్పి అక్కున చేర్చుకోవాలని సూచిస్తున్నారు.

సత్తా చాటిన మున్సిపల్ స్కూల్స్

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ స్కూల్స్ విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సత్తా చాటారు. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించారు. నగరంలోని 29 మున్సిపల్ పాఠశాలల పరిధిలో సత్యనారాయణపురం ఎకెటిపిఎం సిహెచ్ఎస్‌కు చెందిన నందీపు జోయెల్ సుమన్‌కు 590 మార్కులు వచ్చాయి. జిడిఇటిఎంసిహెచ్ఎస్‌కు చెందిన జమీమ దెబోరా 588, అలాగే ఎస్‌బివిఎస్ఆర్ఎంసిహెచ్ఎస్‌కు చెందిన కొండవల్లి ప్రణీతసాయి 584, జిడిఇటిఎంసిహెచ్ఎస్‌కు చెందిన వై.శ్యామ్ 584 మార్కులు సాధించారు. వీరంతా అత్యధిక స్థాయిలో ఫలితాలు సాధించిన వారిలో నిలిచారు. 2,578 మంది మున్సిపల్ పాఠశాల విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 1622 మంది ఉత్తీర్ణులై, 63 శాతం (మిగతా 6లో)

రిమాండ్ ఖైదీ మృతి

ప్రజాశక్తి - అవనిగడ్డ : ఓ హత్య కేసుకు సంబంధించి అవనిగడ్డ సబ్‌జైల్లో రిమాండ్‌లో ఉన్న ఖైదీ అనుమానాస్పద స్థితిలో మరణించాడు. ఈ సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఉయ్యూరు మండలం కాటూరుకు చెందిన పులి కోటేశ్వరరావు (38) ఓ హత్య కేసులో న్యాయమూర్తి రిమాండ్ విధించారు. దీంతో శుక్రవారం కోటేశ్వరరావును మచిలీపట్నం సబ్ జైలు నుండి అవనిగడ్డ సబ్‌జైలుకు తరలించారు. అయితే శనివారం మధ్యాహ్నం సబ్ జైల్లో లుంగీతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అవనిగడ్డ ఏరియా ఆస్పత్రికి తరలించారు. జైలు వార్డెన్ పెద్దిరాజు ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పిడుగుపడి రైతు మృతి

నేడు నీట్

27 పరీక్షా కేంద్రాలు

14,843 మంది విద్యార్థులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్టు (నీట్) - 2023 పరీక్షకు నగరంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలల్లో ఎంబిబిఎస్, బిడిఎస్ సీట్ల భర్తీ కోసం నిర్వహించే నీట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుంది. ఆదివారం జరిగే ఈ పరీక్షకు నగర పరిధిలోని 27 కేంద్రాల్లో 14,843 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షరాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా ఏర్పాట్లు చేశామని ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు తెలిపారు.

నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలి

జిల్లా ప్రత్యేక అధికారి లక్ష్మీషా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), మోపిదేవి : జిల్లాలోని అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కషి చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి లక్ష్మీషా అధికారులను ఆదేశించారు. శనివారం స్పందన సమావేశ హాలులో విపత్తు నిర్వహణ, గృహనిర్మాణం, జగనన్నకు కార్యక్రమాలపై ఆయన జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లక్ష్మీషా మాట్లాడుతూ ఈనెల 9న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మొక్కజొన్న, పసుపు, అరటి వంటి పంటలకు నష్టం వాటిల్లిందని, దీనికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ క్రమం తప్పకుండా పంట నష్ట అంచనాలు రూపొందించి నివేదికను సమర్పించాలన్నారు. ఈసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మోపిదేవి మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న లక్ష్మీషా

దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఉదారంగా అందించి రైతులకు అండగా ఉంటామని, రైతులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర గహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి లక్ష్మి షా వెల్లడించారు. శనివారం మోపిదేవి మండలం మోపిదేవి,బొబ్బర్లంక, కే. కొత్తపాలెం గ్రామాలలో పర్యటించి గహ నిర్మాణం, దెబ్బతిన్న పసుపు పంట, మొక్కజొన్న పంట పొలాలను, రైతు భరోసా కేంద్రం పరిశీలించారు. తొలుత మోపిదేవి గ్రామంలో 2019-20 పిఎంఏవై - వైఎస్ఆర్ అర్బన్ పథకం కింద నిర్మిస్తున్న హౌసింగ్ లేఅవుట్ ను పరిశీలించి లబ్ధిదారులు మోపిదేవి దుర్గా శ్రీవల్లితో మాట్లాడారు. ప్రభుత్వం రంగులు ఇస్తుందని వాటిని వేసుకోవాలని సూచించారు. ఆ లేఅవుట్ రెండు ఎకరాల్లో ఏర్పాటు చేశారని, అందులో 74 ప్లాట్లు ఉండగా ఇప్పటికే 54 మంది ఇల్లు కట్టుకున్నారని, ఇంకా 20 ఇల్లు

భాస్కరరావు జీవితం స్ఫూర్తిదాయకం

- వర్ధంతి సభలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజాశక్తి - మొవ్వ : కార్మిక, కర్షక, శ్రామిక వర్గాల అభ్యునతే లక్ష్యంగా తుదిశ్వాస వరకు ప్రజలపక్షాన అనేక పోరాటాలు నడిపి చేబ్రోలు భాస్కరరావు ప్రజానాయకుడిగా ఎదిగిన తీరు అందరికీ స్ఫూర్తిదాయకమని పలువురు నేతలు కొనియాడారు. మొవ్వ మండలం చినముత్తేవి సెంటర్‌లో శనివారం చేబ్రోలు భాస్కరరావు 2వ వర్ధంతి సభ సిపిఎం మండల సీనియర్ నాయకులు మద్దుల బసవారావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ పార్టీ ఆశయాలను, పిలుపులను తుది శ్వాస వరకు ముందుకు తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేశారని, ఆయన కృషి అనిర్వచనీయమైనదని అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజాసమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేసిన ఆయన జీవితం అనుసరణీయమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు మాట్లాడుతూ పేదలపక్షాన అనేక భూపోరాటాలు చేసి అనేక మందిని భూ యజమానులుగా చేయటంలో భాస్కరరావు కీలకభూమిక పోషించారని కొనియాడారు. దివి, పామర్రు డివిజన్లలో అనేక ప్రజా

సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, చిత్రంలో జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

పోరాటాలను ముందుండి నడిపించారని అన్నారు. భాస్కరరావు భౌతికంగా లేనప్పటికి ప్రతి పేదవాడి గుండెల్లో ప్రజానాయకుడిగా స్థానం సంపాదించారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తామన్నారు. సిపిఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుకు పర్యాయపదంగా భాస్కరరావు నిలుస్తారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన పంథా అందరికీ అనుసరణీయమన్నారు. సిపిఎం మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా పేదల పక్షాన (మిగతా 6లో)

మాట్లాడుతున్న రాజు

స్పోకెన్ ఇంగ్లీషు అవసరాన్ని గుర్తించాలి

- బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ ఇంజినీర్ రాజు

ప్రజాశక్తి - విజయవాడ : స్పోకెన్ ఇంగ్లీషు నేర్చుకుంటున్నామంటే సరదాకుకాదని, అది మన జీవితంలో ఉపయోగపడేలా మార్చుకోవాలని బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ ఇంజినీర్ రాజు అన్నారు. శనివారం బాలోత్సవ భవన్లో ప్రారంభమైన ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మనం పనిచేస్తున్న రంగంలో రాణించాలన్నా, అభివద్ధి కావాలన్నా, ఉన్నత స్థానానికి చేరాలన్నా ఇంగ్లీషుపై పట్టుసాధించాల్సిన అవసరం పెరిగిందన్నారు. ఇంగ్లీషు నేర్చుకోవాలంటే ఆసక్తితోపాటు పట్టుదల కూడా ఉండాలన్నారు. అవకాశం ఉన్నప్పుడల్లా ఇంగ్లీషు వినాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన బాలోత్సవం బాధ్యులు ఎస్‌పి రామరాజు మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీషు, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పరిజ్ఞానం అవసరమన్నారు. ఎంబి విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పి.మురళీకష్ణ మాట్లాడుతూ ఆయా ప్రాంతాలలో మనం రాణించాలంటే అనుసంధాన భాషగా ఇంగ్లీషును నేర్చుకోవాలన్నారు. అదే సమయంలో మాతభాషనూ విస్మరించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబివికె బాధ్యులు యు.వి. రామరాజు పాల్గొన్నారు.

టిడిపి,వైసిపి నాయకుల సవాళ్లు, ప్రతిసవాళ్లు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : టిడిపి-వైఎస్సార్‌సిపిల మధ్య ఇబ్రహీంపట్నంలో శనివారం ఘర్షణ వాతావరణం కనపించింది. గత నాలుగురోజులుగా వైసిపి, టిడిపి శ్రేణుల మధ్య సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు సవాళ్ళు ప్రతిసవాళ్ళు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో టిడిపి చెందిన నాయకులు కొత్తపల్లి ప్రకాష్ వైసిపి చెందిన నల్లమోతు ప్రసన్నబోస్‌ను కనబడితే పూడ్చివేస్తానని గేట్‌కు కట్టివేస్తాననటంతో వివాదం చేలరేగింది. దీనికి ప్రతి సవాలుగా ప్రసన్నబోస్ నీకు దమ్ముంటే నన్ను కట్టివేయమంటూ శనివారం నీ ఇంటి వద్దకే వైసిపి శ్రేణులతో వస్తాననటంతో వివాదం తారస్థాయికి చేరింది. బోస్ తో పాటుగా వైసిపి నాయకులు పాలడుగు దుర్గాప్రసాద్ కార్యాలయం వద్దకు భారీగా వైసిపి శ్రేణులు చేరుకోవడంతో టిడిపి శ్రేణులు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి రాగా దగ్గరలోనే వైసిపి కార్యాలయం ఉండటంతో బోస్ స్టేషన్ ముందుకు వచ్చి ప్రకాష్ బయటకి రావాలంటూ తనను కట్టివేయాలంటూ అనడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం స్టేషన్ వద్ద కనబడింది. దీంతో సిఐ పి శ్రీను నేతృత్వంలో ఎసైలు వైసిపి శ్రేణులను పార్టీ ఆఫీసులోకి పంపించి ఆపడంతో సిఐ ఇరువర్గాలతో సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. టిడిపి వారు పిర్యాదు అందజేసి స్టేషన్ నుండి వెళ్ళడంతో వైసిపి శ్రేణులు కూడా పిర్యాదు చేశారు.

8 నుంచి వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ప్రభుత్వ ఆదేశానుసారం కష్ణాజిల్లా గ్రంధాల సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంధాల నందు ఈ నెల 8 నుండి 11 వరకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిని పాలేటి ప్రభ శనివారం తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిక్షణ కార్యక్రమంలో కథలు చదివించడం, కథలు చెప్పించడం, చిత్రలేఖనంలో మెలుకవులు, బొమ్మలు తయారు చేయించడం, ఆటలు, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్, తెలుగులో చక్కన దస్తూరి, సైన్సు, గణితం మొదలగు విషయాలలో అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయుల చే శిక్షణ ఉచితంగా నేర్పిస్తామన్నారు. ఈ అవకాశమును నాలుగవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'కృష్ణచైతన్య' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-విజయవాడ : పదో తరగతి పరీక్షల్లో విజయవాడ కృష్ణలంకలోని కృష్ణచైతన్య స్కూలు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారని ప్రిన్సిపల్ ఎల్.ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థిని బి.సౌజన్య 591/600 మార్కులు సాధించిందని చెప్పారు. సిహెచ్ వెంకట నందిని 577, ఎండి షహనావాజ్ 572 మార్కులు సాధించారని వివరించారు. 24 మంది విద్యార్థులకు 500 పైబడి మార్కులు వచ్చాయని తెలిపారు. ఏటేటా తమ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణతా శాతం సాధిస్తున్నారన్నారు. కృష్ణలంక ప్రాంతంలో తమ విద్యార్థులు తిరుగులేని విజయాలను సాధిస్తున్నారని తెలిపారు. పట్టుదలతో చదివితే అత్యధిక మార్కులు వస్తాయని తమ విద్యార్థులు ఆచరణలో చూపించారని ఆయన తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు.

నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన విద్యార్థి బి పార్థసారథి 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినందుకు ఆ విద్యార్థిని శాసనసభ్యులు సామినేని ఉదయభాను అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ఎంఎల్ఏ ఉదయభాను

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా నాయారణ స్కూల్స్ ఏజీఎం హరీష్ బసవరాజ్, కోఆర్డినేటర్ శివరామకష్ణ, ప్రిన్సిపల్ కెవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ విద్యార్థుల అత్యున్నత ప్రతిభ.

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పట్నంలోని విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనపర్చినట్లు పాఠశాల యాజమాన్యం శనివారం తెలిపింది. స్కూల్ ఫస్ట్ తోకల హర్షిత - 584, బండ్ల నిఖిత - 584, స్కూల్ సెకండ్ గుగులోతు తాన్యా నాయక్ - 580, గురుగుబెల్లి జస్మిత - 580, చేకూరి కవిత - 580 మార్కులు సాధించారన్నారు.

షేర్ మహమ్మద్ పేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం

మండలంలోని షేర్ మహ్మద్ పేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాలలో మొత్తం 71 మంది విద్యార్థులకు గాను 68 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రమణ తెలిపారు. 560 మార్కులు సాధించిన విద్యార్థిని ముల్లంగి అక్షిత, 550 మార్కులతో రెండవ స్థానంలో ముంగి మౌనిక, 546 మార్కులతో మూడవ స్థానంలో యలమందల సుధీర్ లు మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

తపోవన్ విద్యార్థుల ప్రభంజనం.

పట్టణంలోను తపోవన్ విద్యాలయం మొదటి బ్యాచ్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం సుధీర్ తెలిపారు. మొత్తం 26 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 26 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. మొత్తం 26 మంది విద్యార్థులలో 19 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారన్నారు.

ఏవిఆర్ పిఎం స్కూల్ విద్యార్థుల విజయభేరీ

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణంలోని ఏవిఆర్ పిఎం స్కూల్ నందు అర్జున్ 588 మార్కులతో నందిగామ టాప్ గా నిలిచారు. మొత్తం 72 విద్యార్థుల గాను 39 విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గాభవాని, సెక్రటరీ పూర్నేష్ అభినందించారు.

బండారు జమలయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-మైలవరం : కమ్యూనిస్టు పోరాటాలే పేద ప్రజలకు అండ అని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శుల సభ్యులు పివి ఆంజనేయులు అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు కమ్యూనిస్టు నేత బండారు జమలయ్య 11వ వర్ధంతిని జి కొండూరు మండలం, కుంటముక్కల గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం పోరాటమే సరైన మార్గమని పేద ప్రజల కోసం బండారు జమలయ్య చేసిన పోరాటాలు మరువలేనివి అన్నారు. ఆయన ఆశయాల కోసం నేటి నాయకులు ఆయన ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం మహేష్,జి కొండూరు మండల కార్యదర్శి కే బాలకష్ణ,

జమలయ్య కుటుంబ సభ్యులు బండారు చిన్న వెంకటేశ్వరరావు,పెద్ద వెంకటేశ్వరరావు,కనగల వెంకట్,ఎం వెంకాయమ్మ, బిక్షాలు,వంగూరి శీను, అబ్రహం,పామర్తి చంద్రం, జగన్నాథం, కష్ణ, లింగాల పేరయ్య,పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడిలో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం నందు భద్రతా పెంపు చర్యలలో భాగంగా శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన డోర్ ఫ్రేమ్ మెటల్ డీటేక్టర్లు మరియు హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటేక్టర్‌లను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, చింతా సింహాచలం, బచ్చు మాధవీ కష్ణ పరిశీలించారు. కొండ పైన మరియు క్రింద, భక్తులు క్యూ లైన్‌లలోకి ప్రవేశించు పలు ప్రదేశాలలో ఎనిమిది డోర్ ఫ్రేమ్ మరియు పది హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటేక్టర్లును గత ట్రస్ట్ బోర్డు సమావేశం నందు ఆమోదించి సుమారు రూ. 6 లక్షలతో దేవస్థానం వారు ఏర్పాటు చేసినట్లు చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు.

దోమల నివారణ చేపట్టాలి : కమిషనర్

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో రెండవ వార్డు శనివారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం పర్యటించారు. వార్డులో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వెక్టార్ కంట్రోల్ మేథడ్ ప్రకారం వార్డులలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. దోమల లార్వ ఉండే ప్రదేశాలలో ముందుగా గుర్తించి ఆయా ప్రదేశాలలో మలాతిన్, దోమల మందు పిచికారి చేయాలని సూచించారు. అనంతరం మక్కా మసీద్, చెరువు బజార్, భారతి నగర్ ఏరియాలో మంచినీటి సరఫరా గురించి ప్రజలను అడగి తెలుసుకున్నారు.

తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వి. గోపాల కష్ణరావు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ చైర్మన్ చెన్న కేశవ రావు ఆయనను సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు ఘోర పరాభవం తప్పదని జనసేన పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ విమర్శించారు. శనివారం 54వ డివిజన్ అధ్యక్షులు కంది రాజా ఆధ్వర్యంలో వించిపేట గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నుండి ప్రారంభించి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మహేష్ ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచారు. పులిచేరి రమేష్, డివిజన్ అధ్యక్షులు సోమి గోవింద్, మల్లెపు విజయలక్ష్మి, ఏలూరు సాయి శరత్, సిగానంశెట్టి రాము పాల్గొన్నారు.

టిఫిన్ బండ్ల అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక బ్రాహ్మణ వీధిలో గల ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఇంటి వద్ద పశ్చిమ నియోజకవర్గనికి చెందిన ఐదుగురు చిరు వ్యాపారులకు చేయూతను అందిస్తూ ఐదు టిఫిన్ బండ్లను శనివారం వెలంపల్లి కుమార్తె అయిన వెలంపల్లి ఫౌండేషన్ చైర్మన్ సాయి అశ్విత వ్యాపారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వెలంపల్లి రాఘవ నర్సింహారావు, కొనకళ్ళ విద్యాధరరావు, కార్పొరేటర్లు యలకల చలపతిరావు, యరడ్ల అంజనేయ రెడ్డి, బలసాని మన్నెమ్మ, గోదావరి గంగా తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

ప్రజాశక్తి-విజయవాడ : ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యదావిధిగా పని చేస్తాయని ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ ఎ మురళీమోహన్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...విద్యుత్ బిల్లులు ఆదివారం కూడా చెల్లించే సదు పాయం కల్పించామన్నారు. విద్యుత్ వినియోగదారులం దరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

జగనన్న భూ రక్షను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కంచికచర్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న భూ రక్ష, శాశ్వత భూ హక్కు పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నందిగామ డివిజనల్ సర్వే అధికారి యస్. రవీంద్రప్రసాద్ సూచించారు. మండలంలోని పేరకలపాడు గ్రామంలో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం పై శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ పి శంకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో డ్రోన్ ద్వారా గ్రామంలో ప్రతి సర్వే నెంబర్ ను కొలతలు జరుగుతాయన్నారు. సుమారు వందేళ్ళ తర్వాత రాష్ట్ర లో భూ సర్వే చేయటం మంచి పరిణామమన్నారు.

వడ్లమన్నాడు స్కూలుకు ప్రథమస్థానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 499 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 272 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రైవేటు

హైస్కూల్ లలో గుడ్లవల్లేరులో ని ఏఎన్‌ఎం అండ్ వి వి ఎస్ ఆర్ ఎస్ హైస్కూల్ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించగా, ప్రభుత్వ పాఠశాలలో వడ్లమన్నాడు హైస్కూల్ కు మండల ప్రథమ స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. మొత్తం 55 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వడ్లమన్నాడు ప్రభుత్వ పాఠశాలకు చెందిన తోట ధాత్రి శ్రీవల్లి 558 మార్కులు సాధించి ప్రథమ స్థానం సంపాదించుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు శ్రీవల్లిని అభినందించారు.

ఉయ్యూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలకు ప్రథమస్థానం

ప్రజాశక్తి-ఉయ్యూరు

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ధనికొండ గుణాభిరామ

రాజు 583 మార్కులు సాధించి మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఉయ్యూరు ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన జి.వెంకటలక్ష్మి, జి.తుషార, పి.సోమేశ్వర్ 580 మార్కులు సాధించారు. 20 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ ఎం.కె.బాబు తెలిపారు. ఫ్లోరా ఇంగ్లీషుమీడియం స్కూల్కు చెందిన టి. హారిక, ఎస్.కె. షబానాజ్, ఇ. ఆదిత్యారామ్ 589 మార్కులు సాధించినట్లు డైరెక్టర్ అవినాష్ తెలిపారు. రవీంద్రభారతి స్కూలుకు చెందిన బి. వాసంతి 585, పి.హాసిని577, ఫర్హానా559, ప్రణవ్ 550, లక్ష్మి 549 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ టి.జ్యోతి తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల పరిధిలోని 7 జడ్పీ పాఠశాలలకు చెందిన 240 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. ఫలితాలలో 148 మంది ఉత్తీర్ణత సాధించారు. ఘంటసాల జడ్పీ హైస్కూల్లో 88 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 49 మంది ఉత్తీర్ణత సాధించగా షేక్ జాస్మిన్ 575 మార్కులు సాధించి మండలం ఫస్ట్ వచ్చింది. లంకపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు 15 మందికి 10 మంది ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ స్థానంలో కొమ్ముకూరి శ్రావ్య 496 మార్కులు సాధించింది. మల్లంపల్లి జడ్పీ హైస్కూల్ నుంచి 14 మంది పరీక్షలు రాయగా, 10 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, మురాల లక్ష్మీ దమయంతి 460 మార్కులు సాధించింది. మల్లాయి చిట్టూరు జడ్పీ హైస్కూల్ కు చెందిన 14 మంది పరీక్షలు రాయగా, 8 మంది ఉత్తీర్ణత సాధించి లోయ నవ్యశ్రీ 507 మార్కులు సాధించింది. శ్రీకాకుళం జడ్పీ హైస్కూల్లో 51 మందికి 23 మంది ఉత్తీర్ణత సాధించగా, 536 మార్కులను టి.తేజ ఫణి దీప్ సాధించగా, కొడాలి జడ్పీ హైస్కూల్లో 21 మందికి 15 మంది ఉత్తీర్ణత సాధించగా, వి.గాయత్రి 435 మార్కులు సాధించగా, గోగినేనిపాలెం జడ్పీ హైస్కూల్ లో 38 మందికి 34 ఉత్తీర్ణత సాధించగా, పెన్మత్స లోకేష్ వర్మ 573 మార్కులు సాధించి మండలం ద్వితీయ స్థానంలో నిలిచాడు. మండలంలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను పలువురు ప్రముఖులు అభినందించారు.

గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్‌కు అవార్డులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

విజయవాడలో శనివారం జరిగిన డిస్ట్రిక్ట్ 316 అవార్డ్స్ ఫంక్షన్‌లో గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ కి బెస్ట్ క్లబ్ అవార్డు, బెస్ట్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్, బెస్ట్ డీసీలు అవార్డులు అందుకున్నారు. అధ్యక్షులు ఆదినారాయణ, సెక్రటరీ ఎమ్మెస్ మూర్తి, వైపిసి ప్రసాద్, వివి సుబ్బారావు, పుల్లేటి విజయబాబు, వెంకట్రావు, డి.రామకృష్ణ, పి.రవికుమార్, బోస్, నాగేశ్వరరావు, కృష్ణప్రసాద్, జిల్లా గవర్నర్ శ్రీశాంతి చేతులు మీదుగా అందుకున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు.

రైతుల సమస్యలపై ఉద్యమం : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు రెండ్రోజుల్లో పరిష్కరించుకుంటే తీవ్ర పరిణామాలు తప్పబోవని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తన కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దివి ప్రాంతంలో రైతులు అతివృష్టి, అనావృష్టిలతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. గతంలో రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా ప్రభుత్వాలు స్పందించి వారికి అండగా నిలిచేవన్నారు. నీలం సంజీవరెడ్డి మొదలు రోశయ్య వరకు ముఖ్యమంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైతులకు తామున్నామనే భరోసా కల్పించేవారన్నారు. కానీ రైతులు ఎంత నష్టపోయినా, వరదలు, తుఫాన్లు వచ్చినా ఇంటి నుంచి కదలని ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. ఖరీఫ్ ఆరంభంలో ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను ఆర్బికేల ద్వారా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారని కానీ కొనుగోలు చేయడానికి ఒక పోరాటం, డబ్బుల కోసం మరో పోరాటం, ఆఫ్లైన్ నుంచి ఆన్లైన్ చేయడానికి ఇంకొక పోరాటం చేయాల్సివస్తోందన్నారు. 2018 సంవత్సరంలో ఇదే సమస్య రైతులకు వచ్చినప్పుడు రైతు బజార్ల ద్వారా మొత్తం పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామన్నారు. ఒక్క కృష్ణాజిల్లాలోనే 3739 బ్యాగుల మిర్చిని కొనుగోలు చేసి రైతుకు రూ.18.5 0 లక్షలు చెల్లించామన్నారు. బోయినపల్లి ఖమ్మం జిల్లాలకు 12,880 బ్యాగుల మిర్చిని ఎగుమతి చేసి రైతులకు నేరుగా నగదు పడేలా చర్యలు తీసుకున్నామన్నారు

సెయింట్‌జాన్స్‌కు రికార్డు స్థాయి ఫలితాలు

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మండలంలోని సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు పదోతరగతిలో రికార్డు స్థాయి ఫలితాలు సాధించారని ఆ స్కూలు డైరెక్టర్ సాబుజాన్, ఝాన్సీసాబ్ తెలిపారు. తమ పాఠశాల నుంచి మొత్తం 110 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. డి.హర్షిత 585, పి.హాల్లిక సాయిలక్ష్మి 582, ఇ.ప్రణీత్ 580 మార్కులు సాధించారన్నారు. 500కుపైగా

57 మందికి మార్కులు వచ్చాయని తెలిపారు. 550కుపైగా 32 మంది మార్కులు సాధించారన్నారు. ప్రథమ శ్రేణిలో 97, ద్వితీయ శ్రేణిలో 7గురు నిలిచారని వివరించారు. తెలుగులో 99, హిందీ 98, ఇంగ్లీష 98, లెక్కలు 98, సైన్స్‌లో ముగ్గురికి 100, సోషల్‌లో ఆరుగురికి 100 మార్కులు వచ్చాయని వివరించారు. ఏటేటా తమ విద్యార్థులు పదోతరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని వివరించారు. క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇవ్వటంతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

గడపగడపకూ మన ప్రభుత్వం

కోడూరు : గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శనివారం కోడూరు మండలంలోని వి.కొత్తపాలెం సచివాలయం పరిధిలోని జయపురం పంచాయతీలో నిర్వహించారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్రప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన

ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న సింహాద్రి రమేష్‌బాబు

సంక్షేమ పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్, జెడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, వైస్ ఎంపీపీ ముక్కు వెంకటేశ్వరరావు, వైసీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, వి కొత్త పాలెం గ్రామ సర్పంచ్ యలవర్తి నాంచారయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి కొక్కిలి గడ్డ ఏడుకొండలు, కనకమేడల హరి ,గోగినేని బుజ్జి, జిల్లా రైతు నాయకులు కొండవీటి వెంకట నారాయణరావు, బడే హేమ గంగాధర్ రావు,వెన్నా ప్రసాద్, చేబోయిన వెంకటకష్టారావు తో పాటు స్థానిక పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు , వాలంటరీలు పాల్గొన్నారు.

8 నుంచి గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ

పెడన : పెడన శాఖా గ్రంథాలయంలో ఈనెల 8 నుంచి 16వ తేదీ వరకూ విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం 8 నుండి 12 గంటల వరకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటుచేస్తున్నామని గ్రంధాలయాధికారి కె.వి.వి.ఎన్.బసవేశ్వరరావు, పెడన శాఖా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రౌతు ప్రసాద్ తెలిపారు. .

ఆర్థిక సాయం అందజేత

పెడన : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ శనివారం పెడన మార్కెట్ యార్డు సమావేశ మందిరంలో పెడన నియోజకవర్గ పరిధిలో వైయస్సార్ కళ్యాణమస్తు షాది తోఫా పథకాల కింద 96 జంటలకు రూ.67.15 లక్షల ఆర్థిక సహాయం చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద కుటుంబాలలో ఆడపిల్లల వివాహం భారం కాకూడదని జగనన్న కళ్యాణమస్తు షాదీ తోఫా పథకాలు ప్రవేశపెట్టి అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల అధికారులు, నూతన వధూవరులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పొదుపు పథకంపై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి ఆదేశాల మేరకు చాణక్య క్లబ్ ఎకనామిక్స్ అర్థశాస్త్రం ఆధ్వర్యంలో మహిళా సమ్మాన్ పొదుపు పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవనిగడ్డ హెడ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్‌మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు మహిళా సమ్మాన్ పథకం గురించి సోదాహరణంగా వివరించారు. పథకం లక్ష్యాలు, ఉపయోగాలు, కాల పరిమితి మొదలైన అంశాల గురించి వివరించారు. అర్థశాస్త్ర అధ్యాపకులు వీర కుమారి మాట్లాడుతూ పోస్టాఫీస్ ప్రజలకు అందుబాటులో ఉన్న నమ్మకమైన వ్యవస్థని వివరించారు. చిన్న మొత్తాల్లో పొదుపు చేసుకోవడం భవితకు భరోసాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ కు చెందిన పోస్ట్ మాస్టర్ తో పాటు పోస్ట్ మెన్, విద్యార్థులు పాల్గొన్నారు

విశ్వభారతి విజయకేతనం

ప్రజాశక్తి - గుడివాడ

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 100 శాతం ఉత్తరత సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు పాఠశాల చైర్మన్ పొట్లూరు శ్రీమన్నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ శనివారం 10వ తరగతి ఫలితాలు తమ పాఠశాల విద్యార్థులు వి మన్విత్, ఎ నేహరెడ్డిలు 600 మార్కులకు 591 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. పి హర్షిత్, జెపి అభినవ, కెవి వృషిణి వాహన, కె.శ్రీత ప్రశస్థలు 590 మార్కులతో విజయం సాధించారన్నారు. పాఠశాల మొత్తంగా 706 మంది విద్యార్థులకు హాజరు కాగా 76 మంది విద్యార్థులు 580 మార్కులు సాధించారని, 211 మంది విద్యార్థులు 570 మార్కులు సాధించారని, 399 మంది విద్యార్థులు 550 మార్కులు సాధించడం విశేషమన్నారు.

విద్యాలయ విజయ ప్రభంజనం

ప్రజాశక్తి - గుడివాడ

ఎస్‌ఎస్సి ఫలితాలలో విద్యాలయ విజయ ప్రభంజనం సాధించినట్లు డైరెక్టర్ బొప్పన శాంతి, వెంకట విజయభాస్కర్లు

తెలిపారు. శనివారం 10వ తరగతి ఫలితాల్లో విద్యాలయ స్కూల్ నుంచి మూడే రాంగోపాల్ యాదవ్ 583 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, జువ్వనపూడి బెన్హామ్ 58 2 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలోనూ, వరిగంజి హాసిని, రొంగల భావనలు 581 మార్కులు సాధించి తతీయ స్థానంలో నిలిచారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. అలాగే 580 మార్కులు తో ముగ్గురు, 570 మార్కులతో ఏడుగురు, 560 మార్కులతో 9 మంది, 550 మార్కులతో 14 మంది, 500 మార్కులతో 34 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. పాఠశాల మొత్తంగా 70 మంది ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు.

చినముత్తేవి హైస్కూల్‌లో నూరుశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - మొవ్వ

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మొవ్వ మండలంలో 9 ప్రభుత్వ పాఠశాలలో 443 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 308 మంది ఉత్తీర్ణులై 70 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండలంలోని చినముత్తేవి హైస్కూల్లో 22 మందికి 22 మంది పాసై నూరు శాతం ఉత్తీర్ణత పొంది ప్రభుత్వ పాఠశాలలో ముందంజలో నిలిచారు. కూచిపూడి సిద్ధేంద్ర జిల్లా పరిషత్ హై స్కూల్ 35 మందికి 31 మంది పాసై 88.5శాతంతో రెండవ స్థానంలో నిలిచింది., కాజ హైస్కూల్ 51 మందికి 41 మంది ఉత్తీర్ణులై 80 శాతంతో మూడో స్థానంలో నిలిచింది. మొవ్వ హైస్కూల్లో 171 మందికి 120 మంది పాసై 71 శాతం, కోసూరు హైస్కూల్లో 25 మందికి 12 మంది పాసై 48 శాతం, పెదముత్తేవి హైస్కూల్లో 12 మందికి 9 మంది పాసై 75 శాతం, నిడుమోలు హైస్కూల్లో 51 మందికి 20 మంది పాసై 40 శాతం, పెదసనగల్లు హైస్కూల్లో 32 మందికి 24 మంది పాసై 75 శాతం, భట్లపెనుమర్రు హైస్కూల్లో 45 మందికి 28 మంది పాసై 62 శాతం ఉత్తీర్ణతను సాధించాయి.

ఆర్‌బికెల్లో మొక్కజొన్న కొనుగోళ్లు : ఎఒ

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండలంలోని ఆరు రైతు భరోసా కేంద్రాల పరిధిలో 2078 ఎకరాల్లో మొక్కజొన్న సాగును రైతులు చేపట్టారని, ఆయా రైతు భరోసా కేంద్రాల ద్వారా మొక్కజొన్న కొనుగోలును మార్క్ఫెడ్ వారు కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి కె.మురళీకృష్ణ శనివారం తెలిపారు. మార్క్ఫెడ్ వారు క్వింటాలుకు రూ.1962ల కనీస మద్దతు ధరతో నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న పంటను కొనుగోలు చేయటం జరుగుతుందని, రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకుని సంప్రదించి సాగు వివరాలను సిఎంఎపిపి నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని ఏవో తెలియజేశారు.

శ్రీ గౌతమ్ విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పదవ తరగతి పరీక్షల్లో శ్రీ గౌతమ్ విద్యా సంస్థల విద్యార్థులు విజయ ఢంకా మోగించడం అభినందనీయమని శ్రీ గౌతమ్ విద్యాసంస్థల డైరక్టర్ ఎన్. సూర్యారావు అన్నారు. శనివారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా పలితాలలో శ్రీగౌతమ్ విద్యాసంస్థ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మంచి ఉత్తీర్ణతా శాతం సాధించడం పట్ల విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాల వద్ద విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఎన్.వి. రావు మాట్లాడుతూ తమ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో 89 శాతం ఉత్తీర్ణతను సాధించారని అన్నారు. తమ విద్యార్థిని కె.భార్గవి 600 మార్కులకు గాను 573 మార్కులతో స్కూల్ ప్రథమ స్థానంలో నిలవగా, వై.యశశ్విని 559 మార్కులతో ద్వితీయ, పి.మనోజ్ 558 మార్కులతో తృతీయ స్థానం సాధించారని తెలిపారు. సబ్జెక్టుల వారీగా 100 మార్కులకు తెలుగులో వందకు వంద మార్కులు, హిందీలో 99 మార్కులు, ఇంగ్లీషులో 98 మార్కులు, మాథ్స్‌లో 90 మార్కులు, సైన్స్‌లో 99 మార్కులు, సోషల్‌లో 98 మార్కులు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్ తులసి, శ్రీరామ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

'రాకేష్' విద్యార్థుల విజయభేరి

స్థానిక కె.ఎల్ రావు నగర్‌లోని రాకేష్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాల్లో విద్యారులు విజయభేరీ మోగించినట్లు పాఠశాల డైరెక్టర్ ఎన్.వి. రావు తెలిపారు. ఎస్ఎస్‌బి బోర్డు శనివారం విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులతో విజయోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల డైరెక్టర్ ఎన్.వి. రావు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విఎంసి కాలనీకి చెందిన తాడిశెట్టి మాధురి అనే విద్యార్థి 600 మార్కులకు గాను 563 మార్కులతో విజయకేతనం ఎగుర వేసిందని తెలిపారు. మొత్తం 60 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 58 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని వివరించారు. ఎం.డి. అబ్దుల్ రహమాన్ 551 మార్కులు, పి. సన్నీ గ్రేస్ 546, ఎస్.కె. సనా 541, ఎస్.కె. షరాబి 521, కె. నీరద 518, పి. ఝాన్సీ 511, ఎం. చందు 503 మార్కులతో విజయం సాధించినట్లు ఎన్.వి రావు తెలిపారు. ఎస్.కె. సనా తెలుగు, సంస్కృతంలో నూటికి నూరు శాతం మార్కులు సాధించినట్లు చెప్పారు.

శ్రీవిద్యాంజలి హైస్కూల్ విద్యార్థుల విజయ కేతనం

పాతబస్తీలోని వించిపేటలో గల శ్రీ విద్యాంజలి హైస్కూల్ విద్యార్థులు విజయపతకాన్ని ఎగురవేశారని ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. స్కూల్ టాపర్‌గా ఎస్‌కె. తన్వీర్ 536 మార్కులు, సెకండ్ టాపర్‌గా ఎస్. దేవ ప్రసాద్ 518 మార్కులు, థర్డ్ ర్యాంక్ జి. గాయత్రీ లాస్య 485 మార్కులు సాధించినట్లు తెలిపారు. మొత్తం 10 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైతే 9మంది ఉత్తీర్ణత సాధించారన్నారు.

నేతాజీ హైస్కూల్ విద్యార్థుల హవా

పదవ తరగతి పరీక్షల్లో భవానీపురంలోని నేతాజీ హైస్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను కనబర్చి తమ హవాను చాటుకున్నారు. శనివారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో నేతాజీ హైస్కూల్‌కు చెందిన ఎస్ కె. సమర్ సాదియా 600 మార్కులకు గాను 582 మార్కులను, ఎన్. హర్షిత 581,, ఎస్.కె సమీరా 575, ఎస్.కె రహీముల్లా 567, బి.భావన 560 మార్కులను సాధించారు. ఇదే విధంగా 500 మార్కులు పైబడి 25 మంది విద్యార్థులు, 550 మార్కులకు పైన 10 మంది విద్యార్థులు మార్కులను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కె. తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ కుమారి మాట్లాడారు.

నున్న హైస్కూల్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : పదో తరగతి పరీక్షా ఫలితాలలో విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నున్న హైస్కల్ విద్యార్థులు తొలి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. బెజవాడ శ్రీరామ్ 600 మార్కులకుగానూ 577 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్‌తోపాటు మండలంలో ప్రథముడుగా నిలిచాడు. అదేవిధంగా నున్న హైస్కల్‌కు చెందిన మహమ్మద్ సాయి సమీర్ 572 మార్కులతో మండలంలో రెండో ర్యాంక్‌ను సాధించాడు. కాగా, ఉత్తీర్ణతలో కొత్తూరు తాడేపల్లిలోని అలిగినేని పెద ముత్తయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 55.50 శాతంతో మరోసారి మండలంలో

మొదటిస్థానంలో నిలిచింది. కె. తాడేపల్లి నుంచి 83 మంది పరీక్షకు హాజరవ్వగా, 46 మంది ఉత్తీర్ణులయ్యారు. నున్న హైస్కూల్ నుంచి 151 మందికి 63 మంది ఉత్తీర్ణులయ్యారు. నిడమానూరు హైస్కూల్ నుంచి 264 మందికి 120 మంది ఉత్తీర్ణులవ్వగా, గొల్లపూడి హైస్కూల్ నుంచి 53 మంది హాజరవ్వగా 11 మంది ఉత్తీర్ణులయ్యారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ స్థానిక రైతు పేట లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని కనగాల కీర్తన 588 మార్కులతో టౌన్ ఫస్ట్ గా నిలిచిందని ప్రిన్సిపల్ గుత్త ప్రదీప్ తెలియజేశారు. అదేవిధంగా 580 మార్కులకు పైన ఐదుగురు విద్యార్థులు ఉన్నారని 550 మార్కులకు పైగా 30 మంది విద్యార్థులు ఉన్నారని 500 మార్కులు పైన తెచ్చుకున్న వారు 70 మంది విద్యార్థినీ విద్యార్థులని ఆయన తెలియజేశారు. పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డీన్ రవికుమార్ ,వైస్ ప్రిన్సిపల్ వరుణ్ మరియు సి బ్యాచ్ ఇంచార్జ్ శేషగిరి పాల్గొన్నారు.

కాకతీయ పూల విద్యార్థులు విజయకేతనం : పదవ తరగతి ఫలితాల్లో నందిగామ కాకతీయ అపోలో విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ కాపా రవీంద్రనాథ్ శనివారం విలేకరులకు తెలియజేశారు. 600 మార్కులకు గాను బలుగూరు శతి 588 మార్కులు సాధించి నందిగామ టౌన్ ఫస్ట్ నిలిచారని పేర్కొన్నారు. 128 మంది పరీక్ష రాయగా 126 మంది పాసైనారని 98 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్స్ కాపా కార్తికేయ, కాపా భారతి ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీవిద్య పాఠశాలల విద్యార్థులు ప్రతిభ : నందిగామ శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల చైర్మన్ కందుల మల్లికార్జునరావు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేకల రాము శనివారం విలేకరులకు తెలియజేశారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను పాఠశాల విద్యార్థి బి జితేంద్ర 588 మార్కులు, పి నితిన్ రెడ్డి 585 మార్కులు ఎన్ విశాల్ గుప్తా 585 మార్కులు ఎం వసంత అవినాష్ 585 మార్కులు సాధించారని తెలిపారు.

మైలవరం మండలంలో 47.80 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి మైలవరం : పది ఫలితాలలో మైలవరం మండలంలో 47. 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి రత్న శ్యాంబాబు శనివారం తెలిపారు. జెడ్ పి హెచ్ ఎస్ చిలుకూరివారిగూడెం పాఠశాలలో 42.86, జడ్పీహెచ్ఎస్ మైలవరంలో 52, జడ్పీహెచ్ఎస్ చండగూడెం 73.33, జడ్పీహెచ్ పొందుగుల 43.48,జడ్పీహెచ్ఎస్ చంద్రాల41.67, జడ్పీహెచ్ఎస్ వెల్వడం 37.33,జడ్పీ గర్ల్స్ మైలవరం 65.65,ఎల్ హెచ్ ఆర్ మైలవరం 28.7, ఏపీ ట్రైబల్ రెసిడెన్సి మైలవరం 66.67 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అని తెలిపారు.

కనుమూరు పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-గంపల గూడెం : మండలం లోని 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కనుమూరు పాఠశాల విద్యార్థులు మాత్రమే అత్యధిక మార్కులు సాధించారు. గ్రామానికి చెందిన పోతు

రాజు లక్ష్మీశ్రీ 600కు గాను 573 మార్కులు సాధించగా, జెర్రిపోతుల రాముకు 600కి 558 మార్కులు వచ్చాయి. పాఠశాల నుండి 33 మంది పరీక్షల్లో పాల్గొనగా, 30 మంది ఉత్తీర్ణులైయ్యారు. వీరిలో 500 మార్కులు పైబడి ఆరుగురు ఉండడం విశేషం.ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి సోమశేఖర్ నాయక్ అభినందించారు.

శ్రీనిధి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : పదవ తరగతి ఫలితాలలో తమ విద్యార్థుల ప్రభంజనం సష్టించినట్లు తిరువూరు శ్రీనిధి స్కూల్ ప్రినిపాల్ వెంకట నారాయణ తెలిపారు. 600 మార్కులకు గాని షేక్.నీలోఫర్ 589, ఎం.పరూ

షిణి 584, వి.మితిల్ రెడ్డి 582 మార్కులు సాధించినట్లు చెప్పా రు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణ లో కరస్పాండెంట్ఎం. కిషోర్ బాబు, ఉపాధ్యాయులు మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిం చారు.

విద్యార్థినికి అభినందనలు : పరిమిత వనరులు ఉన్నప్పటికీ తమ విద్యార్థిని వి.లక్ష్మి 10వ తరగతిలో 600 మార్కులకు గాను 511 మార్కు లు సాధించినట్లు గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయిని, ఉపాధ్యాయులు తెలిపారు.

జిల్లా పరిషత్ బాలికో ఉన్నత పాఠశాల విద్యార్థునిల ప్రతిభ

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తిరువూరు జిల్లా పరిషత్ బాలికో ఉన్నత పాఠశాల విద్యార్థునులు విజ యఢంకా మోగించారు. మొత్తం 600 మార్కులకు గాను స్ఫూర్తి 564, ముబినా 561, గ్రేష్ మా 535, హర్షిత 516, ఎన్. దీపిక 509, డి.దీపిక 516, తేజ నవ్యశ్రీ 522 మార్కులు సాధించి తిరువూరు మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచారని పాఠశాల ఉపా ధ్యాయిని భరత కుమారి తెలిపా రు. మొత్తం 50 శాతం ఉత్తిర్ణత సాధించినట్లు ఆమె వెల్లడించారు.

పెనుగంచిప్రోలులో 79 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-పెను గంచి ప్రోలు: పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 79 శాతం నమోదు అయింది. మండలం నుండి మొత్తం 472 మంది

విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 373 మంది ఉత్తీర్ణులయ్యారు. మండల కేంద్రము లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నుంచి 67 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 66 మంది ఉత్తీర్ణులు అయ్యారు. ఈ స్కూల్ నుంచి ఈ. గణేష్ రెడ్డి 586 మార్కులు సాధించి మండలం లోనే ప్రథమ స్థానంలో నిలిచాడు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు 145 మందికి 112మంది ఉత్తీర్ణులైయ్యారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి 20 మందికి 11మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, జెడ్పీటీసీ నాగమణి,ఎంపీపీ గాంధీ, ఎంఈవో రవీంద్ర నాయక్ లు ప్రత్యేకంగా అభినందించారు.

నాగార్జున స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -తిరువూరు : పదవ తరగతి పరిక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు అపూర్వ విజయం సాధిం చారని ప్రినిపాల్ కె.నరసింహారావు తెలిపారు. మొత్తం 600 మార్కుల కు గాను వై.లక్ష్మిప్రసన్న 583, బి.కావ్యశ్రీ 582, ఎన్.దుర్గాంజలి 579, ఆర్.మే ఘన 578, జె.భవిష్య 575, అసిఫ్ భాషా, డి.అఖిల 574, యు. అభిషేక్ స్యామ్యూల్ 571 మార్కులతో విజ యకేతనం ఎగురవేశారని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థు లను ప్రినిపాల్ తో పాటు కరస్పాండెం ట్ వి.నాగేశ్వరరావు, నాగార్జున జూ నియర్ కళాశాల ప్రినిపాల్ కె.శేషగిరి రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.సూ రిబాబు, ఛైర్మన్ డి.హనుమంతరావు, ఉపాద్యాయులు అభినందించారు.

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : పదవతరగతి పరీక్ష ఫలితాలలో శ్రీచైతన్య (ఇబ్రహీంపట్నం బ్రాంచ్) పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ ఐనూల్ అన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో యం టాన్సీజాయ్ (591/600) ప్రథమ స్థానంలో ఉండగా బి సమన్విత (587/600) ద్వితీయ స్థానం బి సాకేతి(585/600) తృతీయ స్థానంలో నిలిచారని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

పదవతరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సైతం ప్రతిభ కనబరిచారు. కొండపల్లి బాలికల హైస్కూల్‌లో 134 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు హజరు కాగా 56శాతం ఉత్తీర్ణత శాతం ఉంది. 7గురికి 500 పైగా మార్కులు సాధించగా ఇద్దరికి 546 మార్కులు వచ్చాయి. ఇందులో హేమలత మరియు సుప్రియ 546 మార్కులు సాధించిగా నిహరిక 534 స్ఫూర్తి 534 స్వప్న 519 త్రివేణి 517 జాగృతి 508 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కొండపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్‌కె రెహన్ షరీఫ్ 550, కె దీపిక 513, ఐవెంకట శ్రీనివాస్ 516, వి ప్రణీత్‌కుమార్ 524, వీళ్ళంతా ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ఉత్తమ మా ర్కులు సాధించారు.

రెడ్డిగూడెం మండలంలో 59.6 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : పదోతరగతి ఫలితాల్లో రెడ్డిగూడెం మండలంలో 59.6 శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖాధికారి పి రఘురాం తెలిపారు. రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 63 మందికి 17 మంది, నాగులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి 66 మందికి 30 మంది, కూనపరాజుపర్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి 31 మందికి 11 మంది, కుదప జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి 20 మందికి 9మంది, ఎపి మోడల్ స్కూల్ నుంచి 70 మందికి 50 మంది, కస్తూరిబా గాంధీ విద్యాలయం నుంచి 33 మందికి 16 మంది, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నుంచి 79 మందికి 62 మంది, గీతాంజలి హైస్కూల్ నుంచి 69 మందికి 62 మంది, నారాయణ హైస్కూల్ నుంచి 11 మందికి 10 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఇఓ రఘురాం తెలిపారు.

గీతాంజలి విద్యార్థుల ప్రతిభ: పదోతరగతి ఫలితాల్లో గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ జి మల్లికార్జున రెడ్డి తెలిపారు. వేల్పుల చరిత 600 మార్కులకు గాను 584, బొమ్మిన సింధు 582 మార్కులు సాధించారని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మొదటి స్థానం

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహిస్తున్న పాఠశాలల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మొదటి స్థానం లభించింది.ఆ పాఠశాలకు చెందిన ఏ ప్రేమ్ సాయి 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి చరిత్ర సృష్టించాడు.ఆ పాఠశాల నుండి 550 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు 8 మంది ఉండగా 500 మార్కులకు పైగా సాధించిన 41 మంది విద్యార్థులు 450 మార్కులకు పైగా సాధించిన వారు 59 మంది, 400 మార్కులకు పైగా సాధించిన వారు 81 మంది ఉన్నారు. జిల్లాలోని అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలగా అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిలబడిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.పద్మ రాణి ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా 592 మార్కులు సాధించిన విద్యార్థి ప్రేమ్ సాయి తండ్రి శ్రీనివాసును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలతో పాటు ఇన్చార్జి హెచ్ఎం జిబిఎన్ గోపాల్, పిడి భాను ప్రకాష్ అభినందించారు.

మెరుగైన ఉత్తీర్ణత సాధించాం : ఎంఇఒ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

పదో తరగతి పరీక్షల్లో తోట్ల వల్లూరు మండలం మెరుగైన ఉత్తీర్ణత శాతాన్ని సాధించిందని

మండల విద్యాశాఖ అధికారి జి.వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 216 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 118 మంది ఉత్తీర్ణతను సాధించారని తెలిపారు. తోట్లవల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వల్లూరు హన్సిక 549 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.కావ్య 525 మార్కులతో ద్వితీయ స్థానంలోనూ, అదే పాఠశాలకు చెందిన డి.కోమలి 519 మార్కులతో తతీయ స్థానంలోనూ, జిల్లా పరిషత్ వల్లూరు పాలెం పాఠశాలకు చెందిన జె.నిఖిల్ 519 మార్కులతో తృతీయ స్థానంలో మండలంలో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

సత్తా చాటిన శ్రీ చైతన్య

ప్రజాశక్తి-గన్నవరం..

పదో తరగతి ఫలితాల్లో గన్నవరం కొత్తపేట శ్రీచైతన్య విద్యార్థులు విజయదుందుభి మోగించారని ప్రిన్సిపాల్ ఎస్.గాయత్రి దేవి తెలిపారు. నాదెళ్ల నిఖిత 585 /600 మార్కులు సాధించగా గన్నవరం మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. ద్వితీయ స్థానంలో చింతగుంట తన్మయి 580/600 మార్కులు, తృతీయ స్థానంలో చిక్కవరపు రాజ్యలక్ష్మి 577/600 మార్కులు సాధించారని తెలిపారు. ముగ్గురు 580, ముగ్గురు 570 మార్కులు నలుగురు 560 మార్కులు, ఏడుగురు 550 మార్కులు, 16 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించి శ్రీచైతన్య సత్తా మరోసారి చాటారని తెలిపారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాయని ఈ ఫలితాలే నిదర్శనమని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో నూటికి నూరు శాతం సాధించామని సగర్వంగా తెలుపుతున్నామని ప్రిన్సిపాల్ ఎస్ గాయత్రి తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కృషిచేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ శ్రీను, అకడమిక్ కో ఆర్డినేటర్ వెంకటశివ, ఎజిఎం మురళీకృష్ణ, ఆర్ ఐ. ధీరేంద్ర తో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

నాదెళ్ల నిఖిత

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో సగటున 50 శాతం ఫలితాలు వచ్చినట్లు విద్యా శాఖ అధికారులు ప్రకటించారు. గన్నవరం బాలికోన్నత పాఠశాలలో 110 పరీక్షలు రాయగా 55 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. రెడ్డి పూజిత 575 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో మండలంలో మొదటి స్థానంలో నిలిచిందని హెచ్ఎం అనిత తెలిపారు. దావాజీగూడెం హైస్కూలు లో 111 పరీక్షలు రాయగా 56 మంది ఉత్తీర్ణత సాధించారు. 50 శాతం ఫలితాలు వచ్చినట్లు హెచ్ఎం విజయ రామారావు చెప్పారు. షేక్ ఫాతిమా 559 మార్కులు సాధించి స్కూలు స్థాయిలో టాపర్ గా నిలిచిందన్నారు. గొల్లన పల్లి హైస్కూల్లో 84 మంది పరీక్ష రాయగా 34 మంది విద్యార్థులు పాసయ్యారు. 40 శాతం ఫలితాలు వచ్చినట్లు హెచ్ఎం జగదీశ్వరరావు చెప్పారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో 68 పరీక్షలు రాయగా 27 మంది ఉత్తీర్ణత సాధించి 39 శాతం ఫలితాలు పొందినట్లు హెచ్ఎం దుర్గాభవాని తెలిపారు. ముస్తాబాద హైస్కూల్లో 94 మంది పరీక్ష రాయగా 62 మంది ఉత్తీర్ణత సాధించారు. 66 శాతం ఫలితాలు పొందినట్లు హెచ్ఎం సుబ్బారావు తెలిపారు. 567 మార్కులతో ఖాజాబీ స్కూలు స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. సూరంపల్లి, కేసరపల్లి, వీరపనేని గూడెం గ్రామాల్లోని జిల్లా పరిషత్ స్కూల్లో కూడా 50 శాతం ఫలితాలు పొందారు. ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి చైతన్య స్కూలులో ఎన్.నికిత 585 మార్కులు సాధించి మండల స్థాయిలో ముందంజలో ఉన్నట్లుగా ప్రిన్సిపాల్ గాయత్రి దేవి తెలిపారు. తన్మయి 580 మార్కులతో రెండో స్థానంలో నిలిచిందని చెప్పారు. తమ స్కూలులో నూరు శాతం ఫలితాలు వచ్చాయన్నారు. 61 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. ఇక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దావాజిగూడెం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 2022-23 విద్యా సంవత్సరం 50.45 శాతం సాధించినది.పాఠశాలలో 111 మంది విద్యార్థులు హాజరుకాగా 56 మంది ఉత్తీర్ణత సాధించారు. కుమారి షేక్ ఫాతిమా సాజియా బేగం 559 మార్కులతో ప్రథమ స్థానం, కుమారి మెట్లపల్లి యశస్వి 539 మార్కులతో ద్వితీయ స్థానం మరియు కుమారి కాటూరు శరణ్య 503 మార్కులతో తతీయ స్థానం సాధించారు. ఈ విద్యార్థులను ,పిల్లల తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.విజయ రామారావు, స్టాఫ్ సెక్రటరీ కె.వి.రమణ, కె.అన్నపూర్ణ అభినందించారు.

పూజిత

ఖాజాబీ

గన్నవరం 'స్రవంతి'విజయకేతనం

ప్రజాశక్తి-గన్నవరం

పదో తరగతి పరీక్షలలో గన్నవరం స్రవంతి హైస్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ తెలిపారు. తమ విద్యార్థులు 124 మంది పరీక్షలకు హాజరు కాగా 108 మంది ఉత్తీర్ణత సాధించారు. వై.నాగ శైలజ దుర్గ 582 మార్కులతో మొదటి స్థానంలో ఉండగా, నందిని 580 మార్కులు సాధించి రెండోస్థానంలో ఉన్నట్లు చెప్పారు. 576 మార్కులు పైబడి ముగ్గురు విద్యార్థులు, 550 మార్కులు పైబడి 14 మంది విద్యార్థులు, 500 మార్కులు పైబడి 37 మంది విద్యార్థులు సాధించారని వివరించారు. మొత్తంగా నూటికి 86 శాతం ఫలితాలు సాధించామని చెప్పారు. పట్టుదలతో చదివితే అత్యధిక మార్కులు వస్తాయని తమ విద్యార్థులు ఆచరణలో చూపించారని ఆయన తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు.

వై.నాగశైలజదుర్గ

నందిని

ఎన్ఆర్ఐ వికాస్ ప్రభంజనం

ప్రజాశక్తి-అవనిగడ్డ

తరుణ్‌సాయితేజ

పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో అవనిగడ్డలోని ఎన్ఆర్ఐ వికాస్ విద్యార్థులు అత్యుత్తమ మార్కుల సాధించి ప్రభంజన సృష్టించారు ఆ పాఠశాలకు చెందిన పరుచూరి తరుణ్ సాయి తేజ 600 మార్కులకు 572 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానం సాధించాడు. ఈ పాఠశాల నుండి 23 మంది పరీక్షకు హాజరు కాగా 91.3 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల చైర్మన్ సింహాద్రి వికాస్, ట్రెజరర్ సింహాద్రి కెప్టెన్ లక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ కె.వెంకటేష్ ప్రశంసించారు.

వెంట్రప్రగడ పాఠశాలకు అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-పెదపారుపూడి

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండలంలో ఆరు ఉన్నత పాఠశాలల్లో 231 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 145 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 63 శాతం ఉత్తీర్ణత నమోదయ్యిందని మండల విద్యాశాఖ అధికారి బొడ్డు శ్రీనివాస్ తెలిపారు. ఇన్చార్జి ఎంపీడీవో ఎం.నాగిరెడ్డి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. వెంట్రప్రగడ ఉన్నత పాఠశాలకు ప్రథమ స్థానం సాధించిన ఎం.యువ సూర్య ప్రమోద్‌కు 553 మార్కులు, ద్వితీయ స్థానం సాధించిన ఎం. సంజనకు 551 మార్కులు, తతీయ స్థానం సాధించిన జి.నాగ భాగ్యశ్రీకి 549 మార్కులు, సాధించినందుకు వెంట్రప్రగడ ప్రధానోపాధ్యాయులు కె.హరికిషోర్, ఉపాధ్యాయ సిబ్బందిని ఎం.నాగిరెడ్డి అభినందించారు.

ఎం.యువ సూర్య ప్రమోద్

ఎం.సంజన

జి.నాగభాగ్యశ్రీ

'కొమ్మారెడ్డి' ప్రభంజనం

బంటుమిల్లి : పదోతరగతి ఫలితాల్లో కొమ్మారెడ్డి ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బి.షణ్ముఖ వెంకట్ 588/600 ప్రథమ, ఎస్‌విడి కార్తీక్ 587/600 ద్వితీయ, కె.రాగశ్రీ, ఎం.బాలసుబ్రహ్మణ్యం 585, వి.కీర్తన 583, సిహెచ్.ఈశ్వరీ పద్మలీల 581 మార్కులు సాధించారు. 500కుపైగా మార్కులు సాధించిన వారు 64 మంది ఉన్నారు. 550కిపైగా మార్కులు సాధించిన వారు 28 మంది ఉన్నారు. హాజరైన ప్రతి ఇద్దరిలో ఒకరికి 500కుపైగా మార్కులు వచ్చాయి. మొత్తం హాజరైన వారు 127 మంది కాగా వారిలో ప్రథమ శ్రేణిలో 117, ద్వితీయశ్రేణిలో 7గురు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం పాఠశాలలో మొత్తం 97.6 శాతం ఫలితాలు వచ్చాయని కొమ్మారెడ్డి స్కూలు డైరెక్టర్ కొమ్మారెడ్డి కిశోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులు, కృషిచేసిన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు అభినందించారు.

బి.షణ్ముక వెంకట్

కె.రాగశ్రీ

సిహెచ్ ఈశ్వరి

ఎస్.వి.డినేష్‌కార్తీక్

వి.కీర్తన

ఎం.బాలసుబ్రహ్మణ్యం

టాప్‌గా వాణి విద్యానికేతన్

హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : పదో తరగతి ఫలితాల్లో బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన వాణి విద్యానికేతన్ చెందిన కె.భవ్యశ్రీ 587/ 600 మార్కులు సాధించారు. గీతాంజలి స్కూల్‌కి చెందిన కొల్లపాటి సింధూర 587/ 600 మార్కులు సాధించింది. ఇద్దరు విద్యార్థులు బాపులపాడు మండలంలోనే అత్యధిక మార్కులు సాధించారు. గ్రామానికి చెందిన మరో పాఠశాల విశ్వభారతిస్కూల్‌కి చెందిన విద్యార్థులు జి.మోహన్ సాయి 550 /600, ఎ.వర్షిణి 550 /600 మార్కులు సాధించి తమ సత్తా చాటారు.

కె.భవ్యశ్రీ

ప్రగతిలో ఉత్తమ ఫలితాలు

అవనిగడ్డ : పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో అవనిగడ్డకు చెందిన ప్రగతి విద్యా సంస్థ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి విజయభేరి మోగించారు. ఆ పాఠశాలకు చెందిన కె.భూషిత 600కు గాను 590 మార్కులు సాధించి విజయ భేరి మోగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ససకా పూర్ణచంద్రరావు తెలిపారు. తమ పాఠశాల నుండి 25 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 22 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినితోపాటు ఉత్తీర్ణులైన విద్యార్థులను పూర్ణచంద్రరావు అభినందించారు.

కె.భూషిత

శ్రీ భాషితకు ఉత్తమ ఫలితాలు

మోపిదేవి : మండల కేంద్రమైన మోపిదేవిలోని శ్రీ భాషిత విద్యార్థిని అరవ మహేశ్వరి పదో తరగతి ఫలితాల్లో 581 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. శ్రీ భాషిత నుంచి పదిమంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారు. అందరూ ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 8 మందికి 500కు పైగా మార్కులు వచ్చాయి. అత్యధిక మార్కులు సాధించడంతో పాటు ఉత్తీర్ణులైన విద్యార్థులను శ్రీ భాషిత కరస్పాండెంట్ వేములపల్లి రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

అరవ మహేశ్వరి

శిశువుకు పుట్టిన వెంటనే ఆధార్ నమోదు చేయండి

కలెక్టర్ ఎస్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : శిశువు పుట్టిన వెంటనే ఆధార్ నమోదు చేయించడంతో పాటు ఐదేళ్లుపూర్తయిన వెంటనే బయోమెట్రిక్ నమోదు చేయించాలని దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులకు సూచించారు. నగరంలోని కలెక్టర్ విడిది కార్యాలయం నుండి శనివారం ఆధార్ నమోదుపై జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ డిల్లీరావు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన ప్రతి శిశువుకు "శిశు యాప్" ద్వారా తల్లిదండ్రుల ఆధార్ వివరాలతో తప్పనిసరిగా చైల్డ్ ఆధార్ నెంబర్ నమోదు చేయాలని అన్నారు. ఐదు సంవత్సరాల నాలుగు నెలలు పూర్తి అయిన తర్వాత పిల్లల ఫింగర్ ప్రింట్ తో బయోమెట్రిక్ సీడింగ్ చేయించాలన్నారు. శిశు ఆధార్ ప్తె ప్తైవేటు ఆసుపత్రులు చర్యలు తీసుకునేలా ఆదేశించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్తైవేటు ఆసుపత్రులలో తప్పని సరిగా శిశు ఆధార్ నమోదు చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఇప్పటికే ఆధార్ కలిగి 10 సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా ఆధార్ వివరాలను ఆప్‌డేట్ చేయించుకోవాలన్నారు. జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాలు, పోస్టాఫీసులు, జాతీయ బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్, తదితర కేంద్రాల వద్ద ఆధార్ నమోదు అప్డేట్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. 18 సంవత్సరాల వయస్సు లోపు ఉన్నవారి ఆధార్ నమోదు నవీకరణ నూరు శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ అప్డేట్ ఉచితంగా రెండు సార్లు చేయవచ్చుని, విద్యా సంస్థలతో సమన్వయం చేసుకుని ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆధార్ అప్డేట్ చేయించుకుంటేనే భవిష్యత్ సంక్షేమ పథకాలు పొందేందుకు వీలవుతుందని అన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు పొందాలంటే ఖచ్చితంగా ఆధార్ అప్డేట్ అయిఉండాలన్నారు. ఈ ప్రక్రియను వైద్య ఆరోగ్య శాఖ అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో చేపట్టాలన్నారు. ఇతర వివరాలకు టోల్ ఫ్రీ నెంబరు 1947 లేదా ష్ట్రవశ్రీజూఏబశ్రీఝఱ.స్త్రశీజ.ఱఅ. వెబ్ సైట్‌ను సందర్శించాలన్నారు. లేదాగ్రామ వార్డు సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్లను సంప్రదించాలని కలెక్టర్ డిల్లీరావు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు.

జూమ్ కాన్ఫరెన్స్‌లో కన్వీనర్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె. అనురాధ, జడ్పిసిఇవో జ్యోతిబసు, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిని డా. యం సుహాసిని, డిఇవో సివిరేణుక, ఐసిడిఎస్ పిడి జి. ఉమాదేవి, యూఐడిఏఐ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వారధిపై ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు

గుంటూరు ఎస్‌పితో కలిసి పరిశీలించిన సిపి కాంతిరాణా

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, విఐపి, ప్రముఖుల పర్యటనల నేపథ్యంలో శనివారం నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా , గుంటూరు జిల్లా ఎస్.పి. ఆరీఫ్ హఫీజ్ కనకదుర్గ వారధి , పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ అధికారులకు , సిబ్బందికి వారు తగిన సూచనలు సలహాలిచ్చారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రముఖుల రాకపోకలు, పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దష్ట్యా ట్రాఫిక్ జామ్ జరగకుండా వారధి ఇరువైపుల ప్రస్తుతం ఉన్న సిబ్బందితో పాటు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. రెండు ఇంటర్ సేప్టార్ వాహనాలు ద్వారా నిరంతరం వారధిపై ట్రాఫిక్‌ను పర్యవేక్షించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాలను తొలగించడానికి వారధికి ఇరువైపులా క్రేన్ , టోయింగ్ వెహికల్ అందుబాటులో ఉంచాలన్నారు. వారిధి పై ఏదైనా అనివార్య కారణాల వల్ల ట్రాఫిక్ ఆగినట్లయితే ప్రక్కన ఉన్న మార్గాల ద్వారా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలన్నారు. వీటిని నిరంతరం పర్యవేక్షించడానికి ఇనిస్పెక్టర్ స్థాయి అధికారిని నియమించడం జరుగుతుందన్నారు. విధులు నిర్వహించే సమయములో ఎక్కడా కూడా పోలీసులు అలసత్వం ప్రదర్శించరాదన్నారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్ ఎ.డి.సి.పి టి.ఆర్.సర్కార్., సౌత్ ఎ.సి.పి డా.రవికిరణ్., గుంటూరు,ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ పనులను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : హనుమాన్ జంక్షన్ లోని బొమ్మలురూలో జరుగుతున్న అంబేద్కర్ కాంస్య విగ్రహ నిర్మాణ పనుల నాణ్యతను విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. విజయవాడ స్వరాజ్య మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకముగా చేపట్టిన అంబేద్కర్ స్మృతివనము పనులలో భాగంగా హనుమాన్ జంక్షన్‌లోని బొమ్మలురూ గ్రామంలో అంబేద్కర్ కాంస్య విగ్రహ తయారీ పనులను ఆయన శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించాలని, ఇది ఒక అద్భుతమైన ప్రాజెక్ట్ అని.. ఎక్కడ పొరపాట్లు లేకుండా అంబేద్కర్ విగ్రహ నిర్మాణం జరగాలని సూచించారు. ప్రధాన విగ్రహంతో పాటు మిగిలిన పనులు సైతం సమయంలోపు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఎపీ.ఐ.ఐ.సీ అధికారులు, కే.పి.సి. ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా)

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం కష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాలతో పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని, వేలాది ఎకరాలలో రెండో పంటగా వేసిన మొక్కజొన్న, జొన్న నూర్చి కల్లాల్లో ఉండిపోయిందని, వర్షాల కారణంగా తడిసిపోయి రంగు మారి, బూజు వసోందని అన్నారు. అట్లాగే లంక భూముల్లో వేసిన పసుపు, మిర్చి పంటలు కల్లాల్లో ఆరబెట్టి ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు ధాన్యం, అరటితోటలకు కూడా నష్టం వాటిల్లిందని తెలిపారు. రబీ ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ధాన్యం, మినుములు అమ్ముకునే విషయంలో రైతాంగం ఎన్నో కష్టాలుపడ్డారని పేర్కొన్నారు. ఇప్పటికీ ఆఫ్‌లైన్లో కొనుగోలు చేసిన 42 వేల టన్నుల ధాన్యాన్ని ఆన్‌లైన్ చేయలేదన్నారు. 4 నెలల క్రితం కొనుగోలు చేసిన ధాన్యానికి ఇప్పటివరకు డబ్బులు చెల్లించలేదన్నారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో కొనుగోలు చేయాల్సిన ధాన్యం మిగిలే ఉందన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే దెబ్బతిన్న పంటలను నమోదు చేసి బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

CHANGE OF NAME

I, ASWATHATI VEERABRAHMA VARA PRASADA RAO (Old Name) Resident of 54-20/2-12/1A, Flat No.101, Bhaskara Grand, NAC Kalyana Vedika Road, Gunadala, Vijayawada, NTR District, A.P-520008. My Name has been changed to **ASWADHATI VEERA BRAHMA VARA PRASAD** Hereafter my name is known as **ASWADHATI VEERA BRAHMA VARA PRASAD.**

CHANGE OF NAME

I, CHEERLA SRI CHANDANA (Old Name) Resident of D.No. 21-9/1-16, Raagam Mastan Rao Street, Madhuranagar, Vijayawada, NTR District, A.P-520011. My Name has been changed to **CHANDANA ROY** Hereafter my name is known as **CHANDANA ROY .**

మొదటి పేజీ తరువాయి

టెన్త్‌లో దిగజారిన స్థానం

హాజరు కాగా 7,371 మంది ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్‌క్లాస్‌లో 11,260 మంది, సెకండ్ క్లాస్‌లో 2,308 మంది, థర్డ్‌క్లాస్‌లో 1,120 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కష్ణాజిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం, ఆయా సబ్జెక్టుల బోధించే ఉపాధ్యాయులు మెరుగైన ఫలితాల కోసం పూర్తి స్థాయిలో దష్టి పెట్టకపోవడం వంటి కారణాలతో 11వ స్థానం దక్కింది.

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గహాల విద్యార్థుల పరిస్థితి

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గహాల విద్యార్థులకు 11087 మంది పరీక్షలకు హాజరుకాగా, 6742 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్తైవేట్ పాఠశాలల నుండి 8583 మందికిగాను 7,946 మంది ఉత్తీర్ణత పొందారు. మొత్తం 4982 మంది ఉత్తీర్ణత సాధించలేకపోయారు. వీరిలో 2963 మంది బాలురు, 2019 మంది బాలికలు ఉన్నారు. 27 పాఠశాలలు నూరు శాతం పలితాలు సాధించాయి. మచిలీపట్నం, గుడివాడ డివిజల్లోని వడ్లమన్నాడు ప్తైవేటు పాఠశాలల్లో సున్నా ఫలితాలు వచ్చాయి.

ఫలితాలు సంతప్తినిచ్చాయి : డిఇఒ తాహెరా సుల్తానా

జిల్లాలో పదో తరగతి ఫలితాలు పూర్తి సంతప్తినిచ్చాయని కృష్ణాజిల్లా విద్యాఖాధికారి తాహెర సుల్తానా ప్రజాశక్తికి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ సున్నా ఫలితాలు రాలేదన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో

ఎన్టీఆర్ జిల్లాలో బాలికలు 75.4 శాతం ఉత్తీర్ణత సాధించి తమ హవా చాటుకున్నారు. బాలురు 70.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లావ్యాప్తంగా 27,136 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 19,828 మంది ఉత్తీర్ణులయ్యారు. 13,692 మంది బాలురు పరీక్షకు హాజరు కాగా, 9,691 మంది బాలురు ఉత్తీర్ణత పొంది 70.78 శాతం ఫలితాలు రాబట్టారు. 13,444 మంది బాలికలు పరీక్షకు హాజరు కాగా, 10,137 మంది ఉత్తీర్ణత సాధించి 75.40 శాతం ఉత్తీర్ణత పొందారు. ఫస్ట్‌క్లాస్‌లో 16,070 మంది, సెకండ్ క్లాస్‌లో 2,805 మంది, థర్డ్‌క్లాస్‌లో 951 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈజిల్లాలో కూడా జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం, ఆయా సబ్జెక్టుల బోధించే ఉపాధ్యాయులు మెరుగైన ఫలితాల కోసం పూర్తి స్థాయిలో దష్టి పెట్టకపోవడం వంటి కారణాలతో 14వ స్థానం దక్కింది.

85 శాతంతో వత్సవాయి మండలానికి మొదటిస్థానం

మండలాల వారీగా చూస్తే 85 శాతం ఉత్తీర్ణతతో జిల్లాలో వత్సవాయి మండలం ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మండలం నుండి ప్రభుత్వ, ప్తైవేటు పాఠశాలల నుండి మొత్తం 534 మంది హాజరుకాగా 452 మంది ఉత్తీర్ణత సాధించి 85 శాతం ఫలితాలను నమోదు చేశారు. ద్వితీయ స్థానంలో విజయవాడ అర్బన్ 78 శాతం సాధించగా, పెనుగంచిప్రోలు 77 శాతం సాధించి మూడో స్థానంలో నిలిచింది.

జడ్‌పి పాఠశాలల్లో 51 శాతం ఉత్తీర్ణత

ఎన్‌టిఆర్ జిల్లాలోని 17 మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 51 శాతం ఉత్తీర్ణత నమోదైంది. జిల్లావ్యాప్తంగా 7521 మంది పరీక్షకు హాజరుకాగా,. 3825 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల్లో 67 శాతం ఉత్తీర్ణత నమోదైంది. జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు మొత్తం 924 మంది పరీక్షకు హాజరుకాగా 618 మంది ఉత్తీర్ణలై 67 శాతం ఫలితాలు సాధించారు.

ప్రయివేటు పాఠశాలల్లో 86 శాతం ఉత్తీర్ణత

జిల్లాలో ప్తైవేటు పాఠశాలల నుండి 14872 మంది పరీక్షలకు హాజరుగా 12787 మంది ఉత్తీర్ణత పొంది 86 శాతం ఫలితాలు సాధించారు.

భాస్కరరావు జీవితం స్ఫూర్తిదాయకం

అవిశ్రాంత పోరుసల్పిన పోరాటయోధుడని కొనియాడారు. ఐద్వా కృష్ణాజిల్లా అధ్యక్షురాలు, భాస్కరరావు సతీమణి చేబ్రోలు బసవపూర్ణ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక, కౌలు రైతు సంఘాల రాష్ట్ర నాయకునిగా ప్రజలపక్షాన పోరాడి అమరుడైన భాస్కరరావు స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, భూపోరాటాల్లో పోలీసు కేసులను, నిర్బంధాలను అధిగమించి పేదలను విజేతలుగా నిలపడంలో ఆయన చూపిన తెగువ మరువలేనిదని ఉద్వేగానికి లోనయ్యారు. ముందుగా భాస్కరరావు స్మారక స్థూపం వద్ద పార్టీ మొవ్వ మండల సీనియర్ నాయకులు మద్దుల బసవారావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి విప్లవాంజలి ఘటించారు.

సత్తా చాటిన మున్సిపల్ స్కూల్స్

ఫలితాలు సాధించారు. ఇంగ్లీషు మీడియంలో 2,346 మంది హాజరుకాగా, 1497 మంది ఉత్తీర్ణులై 64 శాతం ఫలితాలు సాధించారు. అలాగే ఉర్దూ మీడియంలో 62 మందికిగాను 55 మంది ఉత్తీర్ణులై 89 శాతం, తెలుగు మీడియంలో 170 మందికిగాను 70 మంది ఉత్తీర్ణులై 41 శాతం ఫలితాలు సాధించారు. వించిపేటలోని సయ్యద్ నూరుద్దీన్ మున్సిపల్ ఉర్దూ బాలికల హైస్కూల్ నుంచి 23 మంది పరీక్షలు రాయగా, 21 మంది ఉత్తీర్ణులై 91 శాతం ఫలితాలు సాధించారు. అలాగే ఇస్లాంపేటలోని మౌలానా అజాద్ మున్సిపల్ ఉర్దూ హైస్కూల్ నుంచి 20 మంది పరీక్షలు రాయగా, 18 మంది పాసై 90 శాతం ఫలితాలు సాధించారు. భవానీపురంలోని సౌదాఘర్ మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన 13 మంది పరీక్షలు రాయగా, 11 మంది ఉత్తీర్ణులై 85 శాతం ఫలితాలు సాధించారు. అలాగే రాజీవ్‌నగర్‌లోని రాజీవ్‌గాంధీ మున్సిపల్ హైస్కూల్ ఇంగ్లీషు మీడియంనకు చెందిన 28 మంది పరీక్షలు రాయగా, 23 మంది ఉత్తీర్ణులై 82 శాతం ఫలితాలు సాధించారు. పటమట గోవిందరాజు ఈనామ్ ట్రస్ట్ మున్సిపల్ హైస్కూల్ నుంచి 243 మంది పరీక్షలు రాయగా, 198 మంది పాసయి, 81 శాతం ఫలితాలు సాధించారు. రాజరాజేశ్వరిపేటలోని కేర్ అండ్ షేర్ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన తెలుగుమీడియం విద్యార్దులు 23 మంది పరీక్షలు రాయగా, 15 మంది పాసయి 65 శాతం ఫలితాలు సాధించారు. నగరంలోని మున్సిపల్ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మంచి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

BEFORE THE HON'BLE FAMILY COURT JUDGE : NELLORE

F.C.O.P.No. 473 / 2022

Maddela Madhavi - Petitioner

Vs

Maddela Nagaraju - Respondent

Notice to Respondent

Maddela Nagaraju, S/o Late **Srinivasulu,** Working in Sri Krishna Dental Care, Vijayawada, Permanent resident of Vishnalayam Street, Kavali Town, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు మీ నుండి విడాకులు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే23-05-2023**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్.వి.ఎం.కె.వి. ప్రసాద్ రావు,
బి.కాం., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గ్రామీణ ప్రాంతాల్లోని ఇంజనీరింగ్ విద్యార్థులు సైతం మారుతున్న సాంకేతికను అందిపుచ్చుకుని మెళుకువలు నేర్చుకుంటే జీవితంలో మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునని శేషాద్రి రావు గుడ్లవల్లేరు

సెంటరు ప్రారంభంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ప్రసాద్

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్ అన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా అమెరికా, యూరప్, ఆఫ్రికా ఖండాల్లో గూగుల్ డెవలపర్ గ్రూప్స్ నిర్వహిస్తున్న థింక్ టుమారో విజయవాడ చాప్టర్‌ను కళాశాలలో శనివారం ఉదయం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సాఫ్ట్ వేర్ పరిజ్ఞానం విస్తృతంగా కలిగి డెవలపింగ్ రంగంలో అభిరుచి ఉన్న విద్యార్థులకు ముఖ్యంగా గ్రామీణ నేపథ్యం కలిగిన వారికి డెవలపింగ్ నెట్వర్కింగ్ రంగంలో వివిధ అంశాలను నేర్చుకునేందుకు, వివిధ సంస్థలకు సహకారం అందించేందుకు గూగుల్ డెవలపర్ గ్రూప్స్ మంచి అవకాశాన్ని విద్యార్థులకు విజయవాడ కేంద్రంగా సేవలు అందిస్తోందన్నారు. గూగుల్ డెవలపర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దిండి

థింక్ టుమారో విజయవాడ చాప్టర్ ప్రారంభంలో ప్రిన్సిపాల్ ప్రసాద్

టుమారో విజయవాడ చాప్టర్ ప్రారంభోత్సవం తమ కళాశాలలో జరగడం ఎంతో ఆనందదాయకమన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇందులో తమ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలోని వివిధ బహుళ జాతి కంపెనీల వ్యవస్థాపకులు, సిఇఒలు, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన నిపుణులు మరెందరో గూగుల్ డెవలపర్ గ్రూప్స్‌లో రథసారథులుగా ఉన్నారని థింక్ టుమారో విజయవాడ చాప్టర్ లీడర్ అండ్ మెర్కల్ సాఫ్ట్వేర్ సిస్టమ్స్ సంస్థ ప్రాక్టీస్ మేనేజర్ మధు వడ్లమాని పేర్కొన్నారు. గూగుల్ టెక్నాలజీస్, ప్లాట్ ఫామ్స్ పై అభిరుచి కలిగిన స్థానిక సాంకేతిక సంఘాలకు సహాయకారిగా ఉంటూ వివిధ ఆధునిక అంశాలపై కార్యశాలలు, హ్యాకథాన్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో నిగూఢంగా దాగున్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా వివిధ వినూత్న కార్యక్రమాల నిర్వహణ లక్ష్యంగా థింక్ టుమారో అంటూ గూగుల్ డెవలపర్ గ్రూప్స్ ముందుకు సాగుతున్నట్లు మధు వడ్లమాని వివరించారు. నూతనంగా ప్రారంభమైన గూగుల్ డెవలపర్ గ్రూప్స్ విజయవాడ చాప్టర్‌కు సాంకేతికంగా విశేష పరిజ్ఞానం కలిగిన విద్యార్థులను ఆహ్వానించేందుకు గ్రామీణ నేపథ్యంలో కలిగిన శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీని ఎంచుకున్నట్లు వివరించారు. భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ ఇన్నోవేషన్ ఇవాంజలిస్ట్, ఏ.సి.ఐ.సి. కె.ఎల్. స్టార్టప్స్ ఫౌండేషన్ సి.ఈ.ఓ. గోవిల్ అలోక్, జే.ఎన్.టి.యు. హెచ్. టెక్నాలజీ బిజినెస్, సిఇఒ ఇంక్యుబేటర్ కార్తీక్ తాడికొండ, ఏబి టెక్ విల్లే సహ వ్యవస్థాపకులు భరద్వాజ్ అరవపల్లి, డెవలపర్ అడ్వకేట్ మొజిల్లా కళ్యాణ్ దీక్షిత్, మిరాకిల్ సాఫ్ట్వేర్ సిస్టమ్స్, మీన్ స్టాక్ డెవలపర్, రీసెర్చ్ అసోసియేట్ ప్రేమ్ వరీ, స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ లీడర్‌షిప్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ తాళ్లూరి వక్తలుగా విచ్చేసి కృత్రిమ మేధస్సు (ఎఐ) ప్రభావం దాని ఆవశ్యకత, క్లౌడ్ ఉపయోగాలు-సాంకేతికతలో గూగుల్ క్లౌడ్ ప్లాట్ ఫామ్ లీడర్ గా ఎదిగిన వైనం, డిజైన్ థింకింగ్ మైండ్ సెట్ ప్రాముఖ్యత, స్టార్టప్స్‌లో సాంకేతికత అవసరం-ప్రపంచ స్టార్టప్స్ ఈ కో సిస్టంలో ఉన్న మార్పులు వంటి అంశాలపై ప్రసంగించారు. విద్యార్థులు ఉత్సాహంగా హాజరై థింక్ టుమారోపై ఆసక్తిని రేకెత్తించారు. అనంతరం ఆయా అంశాలపై విద్యార్థినీ విద్యార్థులతో చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. అతిథులు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కాలేజీ, భీమవరం, కృష్ణా యూనివర్సిటీ, మచిలీపట్నం, ఎల్.ఆర్.బి.సి., మైలవరం, ఎస్.బి.ఐ.ఈ.టి. నందమూరు, పి.వి.పి.ఎస్.ఐ.టి. విజయవాడ, వికెఆర్అండ్‌వికెవిబి గుడివాడ, శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ నుండి సుమారు 250 మంది విద్యార్థులు హాజరైనట్లు థింక్ టుమారో పోగ్రాం కోఆర్డినేటర్ పి.బాలకష్ణ తెలిపారు. వక్తలు, అతిథులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అకడమిక్స్ డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, వివిధ కళాశాలల నుండి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నాన్ వెకేషన్ డిపార్ట్‌మెంట్‌గా ప్రకటించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఎస్‌సిఇఆర్‌టి వాళ్ళు ఉపాధ్యాయులకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 8 నుండి జూన్ 9 వరకు పాఠశాలలో నిర్వహించాల్సిన ఎన్రోల్మెంట్ డ్రైవ్, పాఠశాలల సంసిద్ధత కార్యక్రమాల వివరాలు విడుదల చేశారని వేసవి సెలవుల్లో పనిచేస్తే సంపాదిత సెలవులు నమోదు చేయవల్సిన అవసరం వుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.కనకరావు,జె.లెనిన్‌బాబు పేర్కొన్నారు. ఎలాంటి అధికారిక ఉత్తర్వులు ఇవ్వకుండా సెలవుల్లో పనిచేయించడం సమాజసం కాదని ప్రభుత్వానికి సూచించారు. వెకేషన్ డిపార్ట్మెంట్‌గా ఉన్న ఉపాధ్యాయులకు సంవత్సరానికి 6 రోజులు సెలవులు నమోదు చేస్తున్నారని ఉద్యోగుల మాదిరిగా ఉపాధ్యాయులను కూడా నాన్ వెకేషన్ డిపార్ట్మెంట్‌గా ట్రీట్ చేస్తూ సంవత్సరానికి 30 రోజుల సంపాదిత సెలవులు ఇవ్వాలనీ, ఆ రకంగా సెలవుల్లో ఉపాధ్యాయులు పనిచేయటానికి సిద్ధమేనని తెలిపారు.

కలెక్టర్‌ను నివేదిక కోరిన లోకాయుక్త

ప్రజాశక్తి-ఉయ్యూరు

గత 100 సంవత్సరాలుగా శ్మశాన భూమిలేని ఉయ్యూరు మండలం ఆనందపురం దళితవాడ సమస్యపై జిల్లా కలెక్టర్‌ను నివేదిక కోరుతూ రాష్ట్ర లోకాయుక్త పి.లక్ష్మణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శీనివాస్ గౌడ్ ఈ సంవత్సరం మార్చి 28న చేసిన ఫిర్యాదుపై లోకాయుక్త ఉత్తర్వులు జారీ చేశారు. ఉయ్యూరు మండలం మండలం

గండిగుంట గ్రామ శివారు ఆనందపురం దళితవాడలో 250 కుటుంబాల వరకు నివాసం ఉంటున్నారు. ఆనందపురం దళితవాడలోని 250 కుటుంబాలకు గత 100 సంవత్సరాలుగా ఆ గ్రామంలో శ్మశాన భూమి లేదనీ, ఆనందపురం పక్కనే ఉన్న చిన ఓగిరాల రెవెన్యూ గ్రామ సర్వే నం.5 లోని పుల్లేరు కాలువ కట్టను శ్మశాన భూమిగా వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి లేఖ, చీఫ్ మినిస్టర్‌ఆఫీస్ నోట్ నం.142/అడిషనల్ సెక్రటరీ (ఎం ఆర్) 2022 సెప్టెంబర్ 17 జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు 2022 డిసెంబర్ 22వ తేదీన ప్రకారం ఆనందపురం దళితవాడకు శ్మశాన వాటికకు భూమిని సేకరించి కేటాయించడానికి ఉయ్యూరు తహశీల్దార్, ఉయ్యూరు ఆర్‌డిఒ తగిన చర్యలు తీసుకోలేదని లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. జూన్ 23లోగా నివేదిక సమర్పించాల్సిందిగా లోకాయుక్త కృష్ణాజిల్లా కలెక్టర్‌ను ఆదేశించారని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

అష్టావధానాలు సంస్కృతికి ప్రతిబింబాలు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

అష్టావధానాలు వంటి ప్రక్రియలు మనం సంస్కతికి ప్రతిబింబాలని అవధాన సరస్వతి బిరుదాంకితులు అష్ట అవధాని దూపాటి రామాచార్యులు అన్నారు. సాహితీ మిత్రులు సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మహతి కళావేదికపై శనివారం సాయంత్రం అష్టావధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు అయిన మచిలీపట్నంలో అష్ట అవధానం తనకి అదష్టంగా భావిస్తున్నానన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు సంస్కృతిని సంప్రదాయాలను చాటి చెప్పేది అష్టావధానాలేనన్నారు. అవధానాలు జానపద కళలు ఇలా పురాతన కళలను సాహితి ప్రక్రియలను మనం కాపాడుకోవాలని కోరారు. సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అధ్యక్షతన జరిగిన సభలో సాహితీవేత్త డాక్టర్ ధన్వంతరి ఆచార్య, ఆర్టీసీ మచిలీపట్నం డిపో మేనేజర్ టి.పెద్దిరాజు, సాహితీవేత్త కేతవరపు శివరాంకుమార్, న్యాయవాది జొన్న విత్తుల మల్లికార్జున ప్రసాద్, భావ తరంగిణి ఎడిటర్ భవిష్య, ప్రముఖ కవయిత్రి వారణాసి సూర్యకుమారి సభలో ప్రసంగించారు. ఆధ్యాత్మికవేత్త ముత్తేవి శశికాంత్ అవధాన కార్యక్రమమునకు ఆశీర్వచనం అందించారు.

అవధానంలో పాల్గొన్న పండితులు

అభివృద్ధిపై బుద్ధప్రసాద్ చర్చకు రావాలి : రమేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ

హత్యలు చేసినవాళ్లు, హత్యా ఘటన బాధితులు అందరిని చుట్టూ కూర్చోబెట్టుకొని తిరుగుతున్న మండలి బుద్ధ ప్రసాద్ రాష్ట్రంలోనే అతిపెద్ద క్రిమినల్ అని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

శనివారం అవనిగడ్డ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధిపై బుద్ధప్రసాద్‌తో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అవుట్ ఫాల్స్ స్లూయిజ్ ల నిర్మాణానికి కోడూరు మండలానికి రూ.10.63 కోట్లు, నాగాయలంక మండలానికి రూ.4.21 కోట్లు మంజూరైతే కట్టకుండా వదిలేసింది బుద్ధ ప్రసాద్ కాదా? అని ప్రశ్నించారు. ఎదురుమొండిదీవులపై కక్ష కట్టి బుద్ధ ప్రసాద్ అన్యాయం చేశారన్నారు. టిడిపి హయాంలో నాణ్యతకు తిలోదకాలు పలికి నిర్మించడంతోనే కోడూరు రోడ్డు పరిస్థితి ఇలా ఉందన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సౌకర్యాల కల్పన వేగవంతం చేస్తుంటే టిడిపి విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు ఇచ్చిన కాలనీలు 30, 20 ఏళ్లుగాగా నేటికీ సౌకర్యాలకు నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల రైతు విభాగం సమన్వయకర్త కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుర్రం బసవయ్య, పంచాయతీ మాజీ ఉపాధ్యక్షులు గాజుల జయ గోపాల్ పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-పెడన

పెడన మండలం కాకర్లమూడి పంచాయతీ కాకర్లమూడిపాలేనికి చెందిన తెలుగుదేశం పార్టి వార్డ్ సభ్యుడు గుడిసే నాగ ఆంజనేయులు ఆ పార్టీని వీడారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న వారందరికీ మంత్రి జోగి రమేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్టంలోని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి వారిని కోరారు. పెడన నియోజకవర్గ అభివృద్ధి మంత్రి జోగి రమేష్‌తోనే సాధ్యమని విశ్వసిస్తూ గ్రామానికి చెందిన వారు వైఎస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పెడన మార్కెట్ కమిటీ చైర్మన్ గరికిపాటి చారుమతి రామానాయుడు, ఎంపీపీ రాజులపాటి అచ్యుత రావు, మండల పార్టీ అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, ప్రధాన కార్యదర్శి పామర్తి సాంబిశివరావు, వైస్ ఎంపీపీ పరసా రాజేష్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి జి.ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కండువాలు కప్పుతున్న మంత్రి జోగి రమేష్

డిఎస్‌పిల బదిలీ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే పలువురు డిఎస్పీలు బదిలీ అయ్యారు. గతంలో 74 మంది డిఎస్పీలను బదిలీ చేసిన డిజిపి శనివారం రాష్ట్ర వ్యాప్తంగా మరో 50 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లాలో దిశా డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న గోపు రాజీవ్ కుమార్ విశాఖపట్నం ట్రాఫిక్ ఏసిపి-2 గా బదిలీ కాగా గుడివాడ డిఎస్పి సత్యానందం పత్తికొండ డిఎస్పీగా బదిలీ అయ్యారు.

గృహ నిర్మాణాలకు రుణ సదుపాయం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

హౌసింగ్ డే సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు అధ్యక్షతన బుక్ కీపర్లు, విఒలు, సిసిలతో సమావేశం శనివారం నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ జగనన్న కాలనీ లే అవుట్‌లో శ్లాబ్ స్థాయిలో ఆగిపోయిన ఇల్లు నిర్మాణం పూర్తి చేయటానికి సభ్యురాలు కట్టిన పొదుపు మొత్తాన్ని ఒకేసారి గ్రూప్ నుండి వెనక్కి ఇచ్చే ఏర్పాటుచేయాలన్నారు. శ్లాబ్ స్థాయిలో రూ.50వేలు ఉంటే స్త్రీనిధి నుండి లోను మంజూరుచేస్తారన్నారు. ఈ కార్యక్రమములో ఎపిఎం సాంబశివరావు, బుక్ కీపర్లు, విఒలు, సిసిలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి : సిపి

మాట్లాడుతున్న పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా

ప్రజాశక్తి-విజయవాడ : నేటి సమాజంలో జరుగుతున్న నేరాలు- ఘోరాలకు సంబంధించిన చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్గి, వాటిని పటిష్టంగా అమలు చేసినప్పుడే నేరస్తుడికి శిక్ష పడటంతో పాటు బాధితులకు న్యాయం జరుగుతుందని నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా అన్నారు. నేర- న్యాయ వ్యవస్థలోని "చట్టాలపై అవగాహన-చర్చా" కార్యక్రమం స్థానిక హెూటల్ లెమన్ ట్రీ ప్రీమియర్‌లో శనివారం జరిగింది. దీనికి పలువురు పోలీసు అధికారులు, ప్రముఖ న్యాయవాదులు పాల్గొన్న ఈ సమావేశంనుద్దేశించి నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ... నేర-న్యాయ వ్యవస్థ నేరస్తులను శిక్షించడానికి, ప్రజల హక్కులు, వారి స్వేచ్ఛను పరిరక్షించడానికి సహాయ పడుతుందని అన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలకు సంబంధించిన చట్టాల్లోని మహిళా చట్టాలు, సైబర్ క్రైమ్, చిట్స్‌ఫండ్స్, అండ్ డిపాజిటరీ చట్టాలు, అరెస్టులు (41-ఎ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్) తదితర అంశాలపై పోలీసులు, న్యాయవాదుల పాత్రపై క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సదరు చట్టాలను నిష్పక్షపాతంగా, పటిష్టంగా అమలు చేస్తేనే నేరస్తుడికి శిక్ష పడటమే గాక, బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు, ది బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెబి సుందర్, ప్రముఖ న్యాయవాదులు దిట్టకవి రామచంద్, బండ్ల సాంబశివరావు, పోలీసు అధికారులు వెస్ట్ ఎసిపి కె హనుమంతరావు, దిశా ఎసిపి వివి నాయుడు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ తదితర అంశాలపై అవగాహన కల్పించి, న్యాయవాదులు అడిగిన పలు పలు సందేహాలను నివృత్తి చేశారు. ఇటీవల కొత్తగా ఎన్నికయిన బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సభ్యులను నగర పోలీసు కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి (రూరల్) అజిత వేజెండ్ల , ప్రముఖ న్యాయవాదులైన దిట్టకవి రామచంద్, బండ్ల సాంబశివరావు, సోము కష్ణమూర్తి, చోడిశెట్టి మన్మధరావు, పోలీస్ ఉన్నతధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా చెస్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని అమ్మనా ఎస్టేట్స్ నందు ఎన్‌టిఆర్ జిల్లా సీనియర్ ఉమెన్స్ చదరంగం పోటీలు శనివారం ఉత్సాహ భరితంగా జరిగాయి. ఈపోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 40 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారని ఎన్‌టిఆర్ చెస్ అసోసియేషన్ సెక్రటరీ మందుల రాజీవ్ తెలిపారు. పోటీలు ఐదు రౌండ్లుగా జరిగాయని, పోటీలను ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి.మస్తాన్‌భాబు అబ్జర్వర్‌గా వ్యవహరించారని తెలిపారు. ఈటోర్నమెంట్‌లో జి.లాస్య 5 పాయింట్లు సాధించి ప్రథమ స్థానం సాధించగా, ఎరీనా క్యాండిటేట్ మాస్టర్ అయిన వై.నిశ్చల నాలుగు పాయింట్లతో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. అలాగే కె.జులేఖ బహార్ నాలుగు పాయింట్లు సాధించి తృతీయ స్థానం, జలవాడ నందిక 3 పాయింట్లు సాధించి నాల్గవ స్థానంలో నిలిచనట్లు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతి సర్టిఫికెట్లను అందచేసినట్లు తెలిపారు. ఈటోర్నమెంట్‌లో మొదటి నాలుగు స్థానాలు సాధించిన క్రీడాకారిణులు ఈనెల 18వ తేదీ నుండి 21వ తేదీ వరకు విజయవాడలో జరుగనున్న రాష్ట్రస్థాయి ఫిడే రేటింగ్ చెస్ ఛాంపియన్ షిప్‌లో ఎన్‌టిఆర్ జిల్లా తరపున పాల్గొంటార న్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా చెస్ అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు ఎండి.అక్బర్ పాషా, మందుల రాజేష్, టోర్నమెంట్ డైరెక్టర్ కె.రాజన్ డేవిడ్ పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో తనూష సత్తా

- విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అభినందన

ప్రజాశక్తి-విజయవాడ : పంజాబ్ రాష్ట్రంలోని మొహాలి లో ఈ నెల 2న ముగిసిన జాతీయ (అంతరాష్ట్ర) రోలర్ స్పీడ్ స్కేటింగ్ ఈవెంట్‌లో విజయ వాడ నగరానికి చెందిన యల్లపు తనుష పథకాలలో సత్తాచాటింది. రింక్-3, రింక్-2 పోటిల్లో అండర్ 5-7 ఏజ్ గ్రూప్ లో స్వర్ణం,కాంస్యం సాదించిన తనుషను నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి శనివారం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించాలని అకాంక్షించారు.

నారాయణ ఒలంపియాడ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కానూరులోని నారాయణ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని స్కూల్ ఏజిఎం మురళీకిషోర్ తెలిపారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఫలితాల వివరాలను తెలియచేశారు. తమ విద్యార్ధి ఎం. హంసిని 600 మార్కులకుగాను 595 మార్కులు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. తమ విద్యార్థులు 500 మార్కులుపైన 30 మంది విద్యార్థులు 550 మార్కులుపైన 15 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. పాఠశాల అధ్యాపకుల అత్యుత్తమ విద్యాబోధన, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే మంచి ఫలితాలను సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎడకమిక్ కో ఆర్డినేటర్ ముక్తారెడ్డి, పాఠశాల జోన్ కో ఆర్డినేటర్ సింహాద్రి విద్యార్థులను అభినందించారు.

'చాంగురే బంగారు రాజా' చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో చాంగురే బంగారు రాజా చిత్ర యూనిట్ సందడి చేసింది. పూర్తిస్థాయి కామెడీ క్రైమ్ జోనర్ లో తీసిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు తప్పక ఆదరించాలని హీరో కార్తీక్ రత్నం కోరారు. చాంగురే బంగారు రాజా సినిమా ప్రమోషన్ లో తొలుత దుర్గమ్మను దర్శించుకుని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందారు.అనంతరం బందర్ రోడ్ లోని మురళి ఫార్చ్యూన్ హెూటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హీరో కార్తీక్ రత్నం మాట్లాడుతూ ప్రముఖ హీరో రవితేజ నిర్మాతగా చాంగురే బంగారు రాజా చిత్రాన్ని నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ చిత్రంలో కామెడీ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తుందని ఆయన తెలిపారు. ప్రముఖ కమెడియన్ హీరో సునీల్ తమ చిత్రానికి వాయిస్ ఓవర్ ఇచ్చారని ఆయన వాయిస్ తో వచ్చిన ట్రైలర్ కి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. దర్శకుడు సతీష్ వర్మ మాట్లాడుతూ ఈ వేసవిలోనే సినిమా రిలీజ్ చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. హీరో రవితేజ నిర్మాతగా వ్యవహరిస్తూ తమను ఎంతగానో ప్రోత్సహించారని ఆయన చేసిన మేలు ఎన్నటికీ మరువలేనని ఆయన పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో హీరోయిన్ నిస్సి, నటీనటులు నిత్య, జోష్ రవి, పుష్ప రవి తదితరులు పాల్గొన్నారు

'లిటిల్ బ్రెయిన్స్' విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నగరంలోని సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రెయిన్స్ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ సుధా ప్రవీణ ముక్తేవి ఒక ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థి యం.ఈశ్వర్ వర్ధన్ 600 మార్కులకుగాను 573 అత్యధిక మార్కులు సాధించినట్లు తెలియచేశారు. ఒత్తిడిలేని నూతన విద్యా విధానంలో పిల్లలు మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మద్దినేని మురళీకృష్ణ తెలిపారు. ఎంజి రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ జోన్‌లోని పి.తేజశ్వంత్ 596 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడన్నారు. ఎల్.వి.ఎన్.శరణ్య 595 మార్కులతో ద్వితీయ స్థానంఒ, కె.రాఘవ, సి. హెచ్.శ్రీసహస్ర, వి.రిషిత, బి.లోహిత్, కె.హర్షిత్‌లు 594 మార్కులతో మూడవ స్థానం సాధించారని తెలిపారు. 595 మార్కులుపైన ఇద్దరు విద్యార్థులు, 590 మార్కులుపైన 58 మంది, 580పైన 327 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. కృష్ణాజిల్లాలో 590 మార్కులుపైన సాధించిన విద్యార్థులలో 75 శాతం శ్రీ చైతన్య విద్యార్థులే ఉన్నారన్నారు.

గంపలగూడెం మండల టాపర్ శ్రీవర్షిత

ప్రజాశక్తి - గంపలగూడెం : పది పరీక్ష ఫలితాల్లో ఊటుకూరుకు చెందిన రామిశెట్టి శ్రీవర్షిత మండల టాపర్ గా నిలిచింది. స్థానికంగా ఉన్న సిద్ధార్థ విద్యాలయం నుండి శ్రీవర్షిత 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి, మండల ప్రథమ స్థానాన్ని పొందింది. పాఠశాల నుండి 44 కు గాను 41 మంది ఉత్తీర్ణులైయ్యాయరి పాఠశాల కరస్పాండెంట్ చెరుకూరి కష్ణారావు తెలిపారు

అన్నదాత కష్టం వర్షార్పణం

వీక్షణం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, ప్రకృతి వైపరీత్యాలు అన్నదాతలను కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. పండించిన పంటలకు కనీస మద్దతు ధర అందక వ్యవసాయంలో పెట్టిన పెట్టుబడులు రైతులకు తిరిగి రావడం లేదు. మరోపక్క ప్రకృతి వైపరీత్యాలతో ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి పండించిన పంటలు తడిచిముద్దయి పోతున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ నిబంధనలు కనీస సాయాన్ని రైతులకు దూరం చేస్తున్నాయి. ఈ వైపరీత్యాలతో వెన్ను విరిగిన రైతుకు కనీస ఊరట దక్కడం లేదు. అన్నదాతలు అప్పుల్లో మునిగిపోతున్నారు. మండు వేసవిలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో వర్షాలు అన్నదాలను కోలుకోలేని దెబ్బతీశాయి. రెండు జిల్లాల్లో మొక్కజొన్న, జొన్న, పసుపు, వరి, మిర్చి తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టం వివరాలను సేకరిస్తున్నారు. కృష్ణాజిల్లాలో 23, 380 క్వింటాళ్ల పసుపు, 1,875 టన్నుల మొక్కజొన్న నీట తడిచాయి. 300 ఎకరాల్లో వరి, 250 ఎకరాల్లో మొక్కజొన్న, 300 ఎకరాల జొన్న పంటలు నేలవాలాయని ప్రాథమిక అంచనా నివేదికను ప్రభుత్వానికి పంపారు. ఎన్‌టిఆర్ జిల్లాలోనూ మిర్చి, మామిడి తదితర పంటలు దెబ్బతిన్నాయి. గత ఏడాది డిసెంబర్ నెలలో కురిసిన వర్షాలకు కృష్ణాజిల్లాలో 40 వేల ఎకరాల్లో వరి పనలు నీట మునిగాయి. 22,594 ఎకరాల వరి పంట నీటమునిగింది. ధాన్యం సేకరణలో ప్రభుత్వం అనసరించిన విధానంతో మిల్లర్లు ఆడింది అట పాడిందిపాటగా సాగింది. ఏగ్రేడ్ ధాన్యం 75 కిలోల బస్తాకు రూ. 1545 వరకు అందాల్సి ఉండగా నాణ్యమైన ధాన్యం అమ్మకాలకే రైతులు అష్ట కష్టాలు పడాల్సి వచ్చింది. నూక, తేమ శాతాలు ఎక్కువగా ఉన్నాయనే సాకులతో తూకంలో బస్తాకు ఎనిమిది నుంచి 10 కిలోల వరకు అదనంగా రైతులను దోచుకున్నారు. రూ. 160 నుంచి 200 వరకు నష్టపోయారు. తడిచిన ధాన్యం కొనుగోలులో మిల్లర్లు చెప్పిందే ధర అన్న చందంగా సేకరణ ప్రక్రియ సాగింది. బస్తా రూ. 1000 నుంచి 1200కు మాత్రమే కొనుగోలు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో కురిసిన వర్షాలకు కొన్ని ప్రాంతాల్లో చేతికంది వచ్చిన మినుము పంట తడిచిపోయింది. ఈ పరిస్థితుల్లో ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు, విపక్షాలు డిమాండ్లను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని రైతన్నలకు ఏ మేరకు ఊరట ఇస్తుందో చూడాల్సి వుంది.

నిబంధనలు

ఎరువులు, పురుగుమందులు, రవాణా, ఇతర వాహన కిరాయిలు ఖర్చులు భారీగా పెరగడంతో వ్యవసాయ పంటల సాగులో పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం పెరిగిన ఖర్చులకు అనుగుణంగా కనీస మద్దతు ధరలను నిర్ణయించడం లేదని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. ఈనేపథ్యంలోనే ప్రకృతి వైపరీత్యాల సమయంలో దెబ్బతిన్న పంటల సేకరణలోనూ, పరిహారం అందించడానికి ప్రభుత్వాలు విధిస్తున్న నిబంధనలు సమస్యగా మారాయి. కోత కోసిన పంటలకు (పోస్టు హార్వెస్టింగ్ తర్వాత) తడిచినపంటలను ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకోవడం లేదు. 33 శాతం పైగా నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలనే సేకరిస్తున్నారు. గత కొన్నాళ్లుగా ఈ మార్గదర్శకాలనే అమలు చేయడంతో బాధిత రైతులకు కనీస ఊరట లభించడం లేదు. సమస్యగా మారిన ఈ నిబంధనల్లో మార్పులు చేసి నష్టపోయిన వారికి పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

- డి.ఎస్.ఆర్.వి.ప్రసాద్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.